# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 4, సంచిక 11 | అక్టోబర్, 2024 | పుటలు 29


## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2-4 | సమాజ వార్తవాహిని |
| 5-6 | కీర్తి కిరీటాలు |
| 7 | సంపాదకీయం |
| 7 | ముఖాముఖీ |
| 8-9 | బహిరంగ వేదిక |
| 9-14 | ఆలంబన క్షేత్రం |
| 15 | తెలంగాణ |
| 16-17 | ఆంధ్ర ప్రదేశ్ |
| 18-19 | ఛత్తీస్గఢ్ |
| 19 | మహారాష్ట్ర |
| 20 | కలం స్నేహితులు |
| 21 | వివాహ వేదిక |
| 22 | శిష్టకరణ ఉద్యోగార్థులు |
| 23 | వ్యవస్థాపక సీమ |
| 23 | ఆరోగ్యమస్తు |
| 24 | భువన కరణం |
| 25 | మన సంపదలు |
| 26 | ఐక్యవేదిక విశేషాలు |
| 27-29 | ప్రత్యేక అనుబంధ సంచిక |


## లేఖ అవార్డులకు మంచి స్పందన

ప్రతిపాదిత లేఖ అవార్డ్స్ కార్యక్రమానికి మన కుల బంధువుల నుండి మంచి ఆదరణ లభించిందని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము.

**Lekha Annual Awards - 2024**

Status of Nominations received (06-Oct, 03:25)

| Category | Total | Nominated By: Self | Nominated By: Others | Received Via: App | Received Via: WhatsApp | Received Via: Email |
|---|---|---|---|---|---|---|
| Lekha Seva Ratna | 33 | 6 | 27 | 31 | 1 | 1 |
| Lekha Seva Dal | 22 | 4 | 18 | 22 | 0 | 0 |
| Lekha Sahitya Ratna | 34 | 4 | 30 | 25 | 3 | 6 |
| Lekha Vaanijya Ratna | 14 | 1 | 13 | 14 | 0 | 0 |
| Lekha Kalaa Ratna | 21 | 4 | 17 | 17 | 1 | 3 |
| Lekha Baala Kalaa Ratna | 19 | 1 | 18 | 16 | 2 | 1 |
| Lekha YouTuber | 9 | 0 | 9 | 9 | 0 | 0 |
| Lekha Keerti Ratna | 21 | 4 | 17 | 19 | 2 | 0 |
| Total | 173 | 24 | 149 | 153 | 9 | 11 |

కొందరు సభ్యుల విజ్ఞప్తి మేరకు నామినేషన్ల గడువును పొడిగించాము. 12-అక్టోబర్-2024 అర్ధరాత్రి వరకు నామినేషన్లు పంపవచ్చు. నామినేషన్లు ఎలా వేయాలో పక్కన ఇచ్చాము చూడండి.

నామినేషన్ల మూల్యాంకన ప్రక్రియ పూర్తి కాగానే అవార్డుల ఫంక్షన్ తేదీని ప్రకటిస్తాం.

నామినేషన్లు దాఖలు ఆన్లైన్లో చేయవచ్చు ఇక్కడ omnibiz.in/LekhaAwards

లేదా, ఈ కింద వాటికి పంపవచ్చు:

- వాట్సప్ ద్వారా 9652233372/9881403533
- లేదా ఇమెయిల్ ద్వారా lekha@skiv.online
- ఈ క్రింది ఆకృతిలో:

***Nominator Details***
Name:
Phone No.:
E-mail id:
Aadhaar No. (optional):
***Nomination Details***
Category:
Nominee:
Identification:
Justification:

మరింత సమాచారం కోసం కుక్ బుక్ డౌన్ లోడ్ చేసుకోండి లేదా 9652233372/9881403533 కు కాల్ చేయండి.

## ప్రత్యేక అనుబంధ సంచిక - కె.వై.సి మరియు ఎ.ఐ.ఎస్.కె.ఎ.

2025 లో ఎ.ఐ.ఎస్.కె.ఎ. తలపెట్టిన శతజయంతి ఉత్సవాల నేపథ్యంలో, "కె.వై.సి & ఎ.ఐ.ఎస్.కె.ఎ" అనే శీర్షికతో ప్రత్యేక అనుబంధాలను మీ ముందుకు తీసుకువస్తున్నామని తెలియజేయడానికి లేఖ సంతోషిస్తుంది. డాక్టర్ చౌదరి ప్రసాద్ రచించిన ఈ ధారావాహిక మన మూలాలను అన్వేషిస్తూ, మన కులం యొక్క చరిత్ర మరియు ఎ.ఐ.ఎస్.కె.ఎ ను తెలుసుకోవడానికి మీకు సహాయపడుతుంది (అందుకే ఆ శీర్షిక). ఈ అనుబంధం ప్రతి లేఖ సంచిక చివరి పేజీలలో చూడవచ్చు. హ్యాపీ రీడింగ్!

## కొన్ని అస్వీకారాలు


ఈ పత్రిక శిష్టకరణ సమాజానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం ఐక్యవేదిక డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంతర్జాల పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే. ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీ లో).


www.skiv.online

# సమాజ వార్తవాహిని

## వినాయక ఉత్సవాల్లో శిష్టకరణాలు

1) మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ మరియు మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ సంయుక్తంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రంగులను ఉపయోగించే వినాయకుడి విగ్రహాలను ఉపయోగించకుండా, పర్యావరణాన్ని పరిరక్షించాలని ఉద్దేశంతో, 300 విగ్రహాలను విజయనగరం పట్టణంలో, అయ్యన్నపేట జంక్షన్ లో మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ తల్లిదండ్రులకు, సాయి కృష్ణ వాకర్స్ క్లబ్ సభ్యులకు మరియు అయ్యన్నపేట జంక్షన్ ప్రాంత పరిసర ప్రజలకు, సంఘ అధ్యక్షులు త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో, పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు త్యాడ వేణుగోపాలం, సభ్యులు శ్రావణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



2) విజయనగరం జిల్లా శిష్టకరణ సంఘం మరియు పట్టణ శిష్టకరణ సంఘం ఉచితంగా వినాయకుని ప్రతిమాలు పంచుతున్న దృశ్యం.



3) విజయనగరం/గజపతినగరం పురిటిపెంట మెంటడ రోడ్ లో గల కరూర్ వైశ్యా బ్యాంక్ ఆవరణలో శిష్టికరణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయకులు విగ్రహాలు మరియు వ్రత సంకల్పం పుస్తకములు పంపిణీ చేయడం జరిగింది.



4) పర్యావరణం ను రక్షిద్దాం మట్టి గణపతులను పూజిద్దాం-- మండలంలోని అనేక గ్రామాల్లో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మట్టి గణపతి పంపిణీ చేశారు. ఆనందపురం మండలం వెల్లంకి గ్రామంలో బీజేపీ విశాఖ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీ పి.వి ప్రసాద్ రావు పట్నాయక్ చేతుల మీదుగా 1500 వినాయక ప్రతిభను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.



5) విజయనగరం జిల్లా శిష్టకరణ సంఘం మరియు పట్టణ శిష్టకరణ సంఘం తరపున వినాయక చవితి సందర్భంగా ఉచిత మట్టి వినాయక ప్రజలందరికీ ఉచితంగా పంచడం మరియు వినాయక వ్రత కల్పం కూడా పంచడం జరిగింది. ఈ కార్యక్రమం విజయనగరం కొమ్మ వీధి జంక్షన్ లో గల శ్రీ ఎంపీ గౌరీశ్వర రావు షాపు వద్ద జరిగింది.



ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా శిష్టకరణ సంఘ అధ్యక్షులు శ్రీ ఎంపి గౌరీశ్వర రావు మరియు పట్టణ శిష్టకరణ సంఘ అధ్యక్షులు శ్రీ కేఎం సంజీవరావు మరియు కోశాధికారి శ్రీ బలివాడ వెంకటరమణరావు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేసినారు

6) శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారి సహాయంతో మురళినగర్ GVMC హైస్కూల్ లో విద్యార్థులకు, టీచర్లకు పర్యావరణ పరిరక్షణ లో భాగంగ కాలుష్య రహిత వినాయక చవితి జరుపుకోవాలని మట్టి గణేశ ప్రతిమలు పంపిణీ చేయడం జరిగింది.- కె, కీర్తిపట్నాయక్



## తెలుగు భాషాదినోత్సవం లో శిష్టకరణాలు

1) తెలుగు వాడుక భాషా పితామహుడు, గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా శ్రీ కుదమ తిరుమలరావు వారి చే గీచిన కీ. శే. రాంమూర్తి పంతులు గారి చిత్రలేఖనం.




2) విశాఖపట్నం లో శివాజీపాలెం పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న శేఖరమంత్రి ప్రభాకర్, స్కూల్ ఉపాధ్యాయిని శ్రీమతి మురహరి తో.



3) 29.08.2024 నాటి సాయంత్రం ఆంధ్రా అసోసియేషన్, రాయపూర్ వారి ఆధ్వర్యంలో మాతృభాష దినోత్సవ సందర్భంగా జరిగిన సంక్షిప్త తెలుగు భాషా సమీక్ష సభలో వేదికనలంకరించిన తెలుగు భాషాభిమానులు శ్రీ డబ్బీరు ప్రభాకర్.




4) తెలుగు వాడుక భాషా పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా, ఉత్కళ తెలుగు సాహితీ వేదిక, పర్లాకిమిడి (ఒడిషా రాష్ట్ర) ఆధ్వర్యంలో 29.08.2024 నాడు నిర్వహించిన జూమ్ సమావేశంలో "తెలుగు తల్లి వెలుగుకి రెవెరెవలా" అనే అంశంపై శ్రీ తిరుమలరావు పాల్గొని తన కవితా గానం వినిపించి ప్రశంసలు పొందారు.




5) అదే అంతర్జాల కవి సమ్మేళనంలో, శరత్కవి శ్రీ డబ్బీరు వీ.ఆర్ మూర్తి పాల్గొని తన కవితా గానం వినిపించి ప్రశంసలు పొందారు.




6) అలాగే ఆ సమావేశంలో శ్రీ బోగీల ఉమా మహేశ్వర్ రావు (ఉమా కవి ) పాల్గొని తన కవితా గానం వినిపించి ప్రశంసలు పొందారు.

7) విశాఖపట్నం, నడుపూరు జిల్లాపరిషత్ హైస్కూలులో ఏడవతరగతి చదువుచున్న చి. పి తనుశ్రీ 29-8-2024 నాడు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ విశాఖజిల్లా వారి ఆధ్వర్యంలో జరిగిన తెలుగుభాషాదినోత్సవ వేడుకలలో పద్యపఠనం లో ప్రథమ బహుమతి పొంది ప్రశంసా పత్రాన్ని అందుకున్నందుకు అభినందనలు తెలియజేద్దాం. ఈమె పెదగంట్యాడకు చెందిన శిష్టకరణ ప్రముఖులు శ్రీ పి తారకేశ్వర్ దాస్ మరియు శ్రీమతి పి పద్మలత దంపతుల ముద్దుల కుమార్తె.

# సమాజ వార్తవాహిని

## రాజకీయ రంగం లో శిష్టకరణాలు

1) ఆలిండియా శిష్టకరణం సంఘం (AISKA) సెక్రటరీ, ఢిల్లీకి చెందిన మన శిష్టకరణం ప్రముఖులు శ్రీ డబ్బీరు ప్రభాకర్ పట్నాయక్ గారి రాయపూర్ నివాసానికి 3-9-2024 నాడు అతిథిగా విచ్చేసి ఆశ్చర్యపరిచిన గౌరవ పార్లమెంటుసభ్యులు (రాజ్యసభ), బిజెపి జాతీయ ఓబిసి మోర్చా అధ్యక్షులు డా. కోవ లక్ష్మణ్ గారు. వీరికి పుష్పగుచ్ఛాన్నందజేసి, శాలువతో స్వాగతం పలకడం జరిగింది.



2) రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు విజయవాడ కలెక్టర్ ఆఫీస్ లో తేది 03.09. న నిర్వహించిన రివ్యూ సమావేశంలో, రాష్ట్ర ప్రభుత్వం నుంచి సత్వరమే వరదబాధితుల సహాయార్థం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు అందించారు. ఈ సమావేశం లో గౌ. మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్, శ్రీ రవీంద్ర, శ్రీమతి అనిత, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు పల్లా శ్రీనివాసరావు, మచిలీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బండి రామకృష్ణ తో పాటు ఆహ్వానం పై శ్రీ అక్కుమహంతి రాజా పాల్గొన్నారు.

3) 33 వ వార్డులో సభ్యత నమోదు కార్యక్రమం గౌరవనీయులు సీనియర్ లీడర్ అయినటువంటి పావని గారి ఆధ్వర్యంలో జరిగింది. అందులో భాగంగా 20 మంది కొత్త సభ్యులని మెంబర్షిప్ కార్యక్రమంలో జాయిన్ చేసుకున్నారు.



4) బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024 పెద్దిపాలెం కింగ్స్ రెస్టారెంట్లో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ రాజ్య సభ సభ్యులు జి.వి.ఎల్ నరసింహారావు హాజరయ్యారు. బిజేపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్, బిజేపి మండలాధ్యక్షులు, సర్పంచులు ఎం.పీ.టీ.సీ లు తదితరులు పాల్గొన్నారు. ఈ సభ్యత్వం నమోదు కార్యక్రమంలో 500 మంది సభ్యత్వం తీసుకున్నారు.

5) సీతానగరం మండలంలోని సూరంపేట గ్రామానికి చెందిన శ్రీ భోగిల గుప్తా ఆదిత్య పట్నాయక్ ఇంట్లో జరిగిన శుభ కార్యక్రమానికి పార్వతిపురం, బొబ్బిలి ఎమ్మెల్యేలు శ్రీ బోనుల విజయచంద్ర, శ్రీ బేబీ నాయుడు హాజరయ్యారు. వారితో పాటు సితార నగరం మండల టి.డి.పి పార్టీ నేతలు, గ్రామపంచాయతీ నేతలు హాజరయ్యారు.





6) పెడన నియోజకవర్గం శాసన సభ్యులు గౌ శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ అన్న గారి ఆదేశానుసారం, శ్రీనివాస్ వీణం వారి ఆధ్వర్యంలో శివాలయం వీధి రెండవ వార్డులో, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు అయిన సందర్భంగా, "ఇది మంచి ప్రభుత్వం" అను సందేశాన్ని, ఇప్పటి వరకు చేసిన పలు అభివృద్ధి సంక్షేమ అంశాలను, డోర్ టు డోర్ కరపత్రాలు పంపిణీ చేసారు.





# సమాజ వార్తవాహిని

## ఉపాధ్యాయ దినోత్సవం లో శిష్టకరణాలు

1) మాతృభూమి సేవా సంఘం మరియు సేవ్ ప్రైవేట్ టీచర్స్ టీం ఆధ్వర్యంలో, ఎన్.వి.ఎన్ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో, విజయనగరం పట్టణంలో గురజాడ గ్రంథాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రైవేట్ స్కూల్స్ ఉపాధ్యాయులకు సన్మానం చేయడం జరిగింది. అందులో భాగంగా, మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ ప్రిన్సిపల్ గా అనేక సేవా కార్యక్రమాలు



చేస్తున్న సందర్భంగా, ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ పి.రఘువర్మ, సాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత పి శ్రీరామ్ మూర్తి, మరియు లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ భీసెట్ బాబ్జి, రిటైర్డ్ కెనరా బ్యాంకు చీఫ్ మేనేజర్ పి ప్రభాకర్ గారు చేతుల మీదుగా శ్రీ త్యాడ ప్రసాద్ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్స్ ఉపాధ్యాయులు, మరియు ఎన్జీవోస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

2) గురుపూజోత్సవ దినోత్సవ సందర్భముగా విజయనగరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారం అందుకోబోతున్న చీపురుపల్లి మండలం, మెట్టపల్లి హైస్కూల్ ఉపాధ్యాయురాలు, మన కులబంధువు శ్రీమతి ఎం. శ్రీకళ (S. A. Math's) కు, మన అందరి తరుపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమెను ఆదర్శంగా తీసుకుని, ఆమె వలె అందరూ వివిధ రంగాల్లో ప్రతిభ, నైపుణ్యం, సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. చీపురుపల్లి మండల శిష్టకరణ సేవా సంఘం.







3) పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో జరిగిన ఒకకార్యక్రమంలో జిల్లా స్థాయిలో 2024 సంవత్సరానికి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికకాబడి, కలెక్టరు గారి చేతుల మీదుగా ప్రశంసాపత్రం, దుశ్శాలువ మరియు మెమెంటో తో సత్కారమందుకున్న ఆరుగురు మన శిష్టకరణ ఉత్తమఉపాధ్యాయులు వరుసగా శ్రీ పక్కి రవీంద్రనాథ్, శ్రీ డొంకాడ లక్ష్మణరావు, శ్రీ గొడబ శేషగిరి, శ్రీమతి డొంకాడ మాధవీలత, శ్రీమతి పోలాకి సుధారాణిగ మరియు శ్రీ రావిపల్లి వాసుదేవరావులు. వీరికి అభినందనలు.

4) శ్రీకాకుళం, అంబేద్కర్ ఆడిటోరియంలో ఉపాధ్యాయుల దినోత్సవ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ మరియు సెంట్రల్ మినిస్టర్ శ్రీ కింజరపు రామ్మోహన్ రావు చేతుల మీదుగా... 2024వ సంవత్సరానికి శ్రీకాకుళం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా సత్కారమందుకున్న, జనవరి 26, 2021 సంవత్సరంలో ITDA సంస్థ వారి నుండి ప్రాజెక్ట్ ఆఫీసర్ అవార్డు గ్రహీత, NIDM సంస్థ వారి నుండి నోడల్ టీచర్ అవార్డు గ్రహీత, నెలబొంతు, మెలియపుట్టి మండలం, గవర్నమెంట్ గిరిజన సంక్షేమ ఆశ్రమ గర్ల్స్ హై స్కూల్ హెడ్మాస్టర్ గా సేవలందిస్తున్న గౌరవ శ్రీ బూరవిల్లి విజయభారతి.



5) లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారు బెస్ట్ టీచర్ అవార్డు ను శ్రీమతి పొట్నూరు రోజా, యాప్రాల్, సికింద్రాబాద్ కు బహుకరించారు.

6) ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా, గార మండలం ఆడవరం ప్రాథమిక పాఠశాల లో, హైదరాబాదుకు చెందిన జి.సి.ఎస్. వల్లూరి






ఫౌండేషన్ ఆధ్వర్యంలో పురస్కారాలు రెండు తెలుగు రాష్ట్రాల ఉపాధ్యాయులకు అందజేశారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత భోగెల ఉమామహేశ్వరరావు (ఉమా కవి) కి కూడా ఆహ్వానం పంపించారు. పౌర విమానాయాన శాఖ కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా ఉమాకవి అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య, యు.టి.ఎఫ్ సంఘ నాయకులు గొంటి గిరిధర్, తదితరులు పాల్గొన్నారు.

7) ఇటీవల పదవీ విరమణ గావించిన వాండ్రంగి గౌరీ కుమార్ ను పూర్వ విద్యార్థులు ఆత్మీయ సత్కారం గావించారు. బొద్దాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేసి గతనెలలో పదవీ విరమణ గావించిన గౌరీ కుమార్ ను, రెండు దశాబ్దాల క్రితంనాటి తన శిష్య బృందం తమ కృతజ్ఞతా పూర్వకంగా ఆత్మీయతతో సన్మానించారు.



# కీర్తి కిరీటాలు

## మెంటల్ ఎబిలిటీ ఒలింపియాడ్ లో రాణించిన చి. రుద్రాంశ్



పూణే నగరానికి చెందిన శిష్టకరణ విద్యార్థి చి. డబ్బీరు రుద్రాంశ్ 2023-24 సం.లో లాజికిడ్స్ (LogIQids) వారు నిర్వహించిన మెంటల్ ఎబిలిటీ ఒలింపియాడ్ పరీక్షలో అంతర్జాతీయ 16 వ ర్యాంకును సాధించి విజేతగా నిలిచాడు. ఇదివరలో NOF Maths Champion League లో టాపర్ గా నిలిచాడు. పూణేలోని సి.పి గోయంకా ఇంటర్నేషనల్ స్కూల్ లో ఫోర్త్ క్లాస్ చదువుతున్నాడు. శ్రీ డబ్బీరు శశిధరరావు మరియు శ్రీమతి స్వాతి దంపతుల కుమారుడు మరియు శ్రీ డి.యమ్,యమ్ రావు, IRAS, రిటైర్డు సీనియర్ డి.యఫ్.యమ్, రైల్వేస్ గారి ముద్దుల మనవడు.

## బ్యాంకు విశ్రాంత ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా శ్రీ రవికుమార్

26-8-2020న వైజాగ్ లో జరిగిన సర్వసభ్య సమావేశంలో విశాఖ జిల్లా బ్యాంకు విశ్రాంత ఉద్యోగుల సమాఖ్య (రాజమండ్రినుండి ఆంధ్రాబ్యాంకుకు చెందిన మన శిష్టకరణం శ్రీ బట్లంకి వీరవెంకట కొండలరావు ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఏపీ స్టేట్ బ్యాంక్ రిటైర్డ్స్ ఫెడరేషన్ కు అనుబంధ సంస్థ) ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన, విశాఖపట్నానికి చెందిన శిష్టకరణం సీనియర్ బ్యాంకర్, ఆంధ్రాబ్యాంక్ (యూబీఐ) రిటైర్డ్ సీనియర్ ఎస్పీఎల్ అసిస్టెంట్, శ్రీ రేగులవలస వెంకట రవికుమార్ గారికి అభినందనలు తెలుపుదాం.






## కుమారి హర్షవర్ధని కి కాలేజ్ బెస్ట్ స్టూడెంట్ అవార్డు

శ్రీ డబ్బీరు సత్యప్రసాద్, విశాఖపట్నం వారి ప్రథమ పుత్రిక కుమారి హర్షవర్ధని, గాయత్రి విద్యా పరిషత్ కాలేజ్ బెస్ట్ స్టూడెంట్ అవార్డు పొంది షీల్డ్ అందుకున్నారు.




## వంశీ కథలు పుస్తక బహుకరణ




శ్రీ బాసంగి సురేష్, హైదరాబాద్, 14/9/24 నాడు త్యాగరాయ గానసభ లో జరిగిన కార్యమంలో వారి కథ ప్రచురితమైన "వంశీ కథలు -2024" పుస్తకాన్ని, గౌ. జస్టిస్ రాధారాణి, శ్రీ తనికెళ్ళ భరణి ద్వారా అందుకున్నారు.

## ఆకాశవాణిలో శ్రీమతి గాయత్రి కథానిక ప్రసారం




పార్వతీపురంకు చెందిన మన శిష్టకరణ ప్రముఖ రచయిత శ్రీ బెలగాం భీమేశ్వరరావు అమ్మాయి శ్రీమతి బెలగాం గాయత్రి కూడా రచయిత్రి అన్న విషయం ఆలిండియా రేడియో వారి ఫేస్ బుక్ చూడగానే తెలుస్తుంది. ఆమె యొక్క తెలుగుకథ "ఆనంది నిలయం" ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రంనుండి 16-09-2024 సోమవారం ఉదయం 7-15 గం కు ప్రసారమయ్యింది.

## ఇంటర్, నీట్ పరీక్షల్లో టాప్ మార్కులు సాధించిన శ్రీనంద

ఇంటర్మీడియట్ 2024, నీట్ 2024లో ఎం.బీ.బీ.ఎస్ అడ్మిషన్లు సాధించిన విశాఖపట్నానికి చెందిన మిస్ ఉర్లాం శ్రీనంద నిహితను అభినందిద్దాం. ఈమె శ్రీ ఉర్లాం శ్రీనివాస్ కుమార్, శ్రీమతి చౌదరి లక్ష్మీ సునంద దంపతుల కుమార్తె.



ఇంటర్మీడియట్ లో 981/1000, నీట్ లో 633/720 మార్కులు సాధించి శ్రీకాకుళం రిమ్స్ (గవర్నమెంట్) లో అడ్మిషన్ పొందారు. ఆమెకు శుభాకాంక్షలు.

## డా. భీమారావుకు జీవితకాల సాఫల్య పురస్కారం

గతంలో సీఎస్ఐఆర్ చీఫ్ సైంటిస్ట్ గా పనిచేసిన ప్రొఫెసర్ డాక్టర్ రఘుపతి భీమారావును 2024 ఆగస్టు 29న కొచ్చిలో భారత ప్రభుత్వ అణుశక్తి విభాగం ముంబైలోని ఐఆర్ఈఎల్ (ఇండియా) లిమిటెడ్ సీఎండీ, రేర్ ఎర్త్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ దీపేంద్ర సింగ్, దక్షిణాఫ్రికా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మైనింగ్ అండ్ మెటలర్జీ, ఇండియన్ స్కూల్ ఆఫ్ మైన్స్ ధన్ బాద్ అసోసియేషన్, కోల్ కతా చాప్టర్, రేర్ ఎర్త్స్ సొసైటీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో ప్రశంసాపత్రంతో సన్మానించారు. ఫొటోలో ముఖ్య అతిథి, ఢిల్లీ సీ.ఎస్.ఐ.ఆర్ డైరెక్టర్ జనరల్ గా తొలి మహిళ, భారత ప్రభుత్వ డీ.ఎస్.ఐ.ఆర్ కార్యదర్శి శ్రీమతి ఎన్. కలైసెల్వి ఉన్నారు.



ముంబైలోని ఐ.ఆర్.ఈ.ఎల్ (ఇండియా) లిమిటెడ్ డైరెక్టర్ (టెక్నికల్) శ్రీ ఎ. మిశ్రా, డాక్టర్ సతీష్ చంద్ర సక్సేనా, ఐ.ఎస్.ఎం.ఎ.ఎ, కోల్కతా తదితరులు వేదికపై ఉన్నారు.

# కీర్తి కిరీటాలు

## విడుదల అయిన మన్యంధీరుడు సీతారామరాజు చిత్రం

20-9-2024 నాడు ఘనంగా విడుదల అయిన చక్కని తెలుగు సినిమా మన్యంధీరుడు సీతారామరాజు. ఇది మన శిష్టకరణ ప్రముఖులు, సినీ నటుడు, సినీ డైరెక్టర్ మరియు సినీ నిర్మాత అయిన విశాఖపట్నానికి చెందిన శ్రీ ఆర్.వి.వి సత్యన్నారాయణ (రేగులవలస వీర వెంకట సత్యన్నారాయణ) ఆర్.వి.వి మూవీస్ అధినేత గారు నిర్మించి, డైరెక్టు చేసి నటుడుగా నటించిన సినిమా.


4-7-2024 నాడు విశాఖలో అల్లూరి సీతారామరాజు జయంతినాడు ప్రిరిలీజ్ ఈవెంటు లో కూడా అతిథులు అందరూ మెచ్చుకున్న సినిమా ఇది.




## డాక్టర్ భీమారావుకు ఒడిశా సీనియర్ సైంటిస్ట్ అవార్డు

ఒడిషా బిగ్యాన్ అకాడమీ, ఒడిషా సైన్స్ అకాడమీ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం, ఒడిషా ప్రభుత్వం 2023 సంవత్సరానికి గాను "ఒడిషా సీనియర్ సైంటిస్ట్" అవార్డుని డాక్టర్ రఘుపాత్రుని భీమారావు, భువనేశ్వర్‌కు ప్రకటించింది.

నిర్వహించబోయే అవార్డు ప్రదానోత్సవంలో ఒడిశా ముఖ్యమంత్రి డాక్టర్ భీంరావుకు అవార్డును అందజేయనున్నారు. లేఖ బృందం అభినందనలు .



**ODISHA BIGYAN ACADEMY**
(ODISHA SCIENCE ACADEMY)
Science & Technology Department, Government of Odisha, India

Letter No. 400/OBA　　　Date : 23.09.202

From
Prof. Ashis Kumar Mohanty
Secretary.

To
Dr. Raghupatruni Bhima Rao,
Metrocity Appartment,
Block-5, 5th Floor, Flat-33, Behera Sahi,
Nayapally, Bhubaneswar
Ph-9437576006, Email. bimarao@gmail.com

**Sub.: Distribution of Award to Scientist by Odisha Bigyan Academy**

Sir,

It is a matter of immense pleasure and great privilege for me to inform you that the Government of Odisha, has decided to felicitate you as **"Senior Scientist of Odisha" for the year 2023** through Odisha Bigyan Academy, Bhubaneswar.

Heartiest congratulations on behalf of the Odisha Bigyan Academy for being honoured with this prestigious recognition.

The felicitation will be in a special state level ceremony and the detail of program will be intimated to you.

Kindly send a passport size colour photograph and updated brief C.V. (both English and Odia) before 4th October, 2024 in the prescribed format.

Yours faithfully,
Secretary

PLOT NO. 8/2, SAHEED NAGAR, BHUBANESWAR - 751007, ODISHA, INDIA
E-mail : odishabigyanacademy1@gmail.com, Website : www.odishabigyanacademy.nic.in

## చంద్రపూర్ జిల్లా బాలికల ఫుట్‌బాల్‌లో చి. జుహిత టీమ్ గెలుపు

ముంబై చంద్రపూర్ కు చెందిన శ్రీ మానాపురం రాజశేఖర్ గారి అమ్మాయి చి. మానాపురం జుహిత సెయింట్ మైఖేల్స్ ఇంగ్లీష్ స్కూల్ (సి.బి.ఎస్.సి)లో 8వ తరగతి విద్యార్థిని (ఫొటోలో మొదటి వరుసలో ఎడమ నుండి కుడివైపుకి నిల్చున్నవాళ్ళలో ఏడవది). ఇటీవల జరిగిన ఫుట్ బాల్ పోటీలలో, అండర్ 14 అమ్మాయిల విభాగంలో, 'ముంబై'కి చెందిన 'చంద్రపూర్' ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించి, జిల్లాస్థాయిలో విజేతగా నిలిచి, రాష్ట్రస్థాయి పోటీకి అర్హత సాధించినందుకు ఆమెకు అభినందనలు.






## నీట్ ద్వారా ఎన్నికైన భావి శిష్టకరణ వైద్యులు

శ్రీకాకుళం జిల్లా గార మండలం, అంబటివానిపేటకు చెందిన చి. నర్సిపురం సిరి (శ్రీ ఏలేశ్వరరావు గారి కుమార్తె) కి NEET పరీక్షలో ర్యాంకువచ్చి, రాజమండ్రి లోని మెడికల్ కాలేజీలో MBBS లో జాయినవుతున్నందుకు అభినందనలు తెలియజేద్దాం.

పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన చి. సాయి ప్రీతి (శ్రీ పోలాకి అప్పారావు గారి మనవరాలు) కి NEET పరీక్షలో ర్యాంకువచ్చి, రాజమండ్రి లోని గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో MBBS లో జాయినవుతున్నందుకు అభినందనలు తెలియజేద్దాం.

పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన చి. హర్ష మెహర్ (శ్రీ గోపాల కృష్ణమూర్తి గారి కుమారుడు) కి NEET పరీక్షలో ర్యాంకువచ్చి, రాజమండ్రి లోని మెడికల్ కాలేజీలో MBBS లోజాయినవుతున్నందుకు అభినందనలు తెలియజేద్దాం.

పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన చి. పొత్తేరు అభిత (శ్రీ కిరణ్ గారి కుమార్తె) కి NEET పరీక్షలో ర్యాంకువచ్చి, కాకినాడ RMC మెడికల్ కాలేజీలో MBBS లో జాయినవుతున్నందుకు అభినందనలు తెలియజేద్దాం

## సురేష్ కి జర్నలిస్ట్ డే సందర్భంగా సన్మానం

జర్నలిస్ట్ డే సందర్భంగా విశాఖపట్నంలోని దక్షిణ నియోజకవర్గం లోని 33 వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు, పాత్రికేయ రంగంలో విశేష అనుభవం ఉన్న సీనియర్ జర్నలిస్టులను దుస్సాలువతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ విచ్చేశారు. ఎమ్మెల్యే చేతి మీదగా జర్నలిజం వృత్తిలో ఉంటున్న శ్రీ మానాపురం సురేష్ కుమార్ ని ఘనంగా సన్మానించారు. ఒక గోల్డ్ మెడల్ ను బహూకరించారు. ఉపాధ్యాయ వృత్తి నుండి జర్నలిజం పై మక్కువతో ఈ వృత్తిని అవలంబించి సమాజంలోని మంచి చెడులను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్న ఒక వారధిలా పనిచేస్తున్న సురేష్ కుమార్ సేవలను కందుల నాగరాజు కొనియాడారు. ఈ కార్యక్రమం విశాఖపట్నంలోని అల్లిపురం వద్ద ఉన్న కందుల నాగరాజు కార్పొరేటర్ కార్యాలయం లోజరిగింది.



# సంపాదకీయం

## దయార్ద్ర హృదయాలు శిష్టకరణములు ...

సమస్త శిష్టకరణ బంధువులకు "లేఖ" హృదయపూర్వక నమస్సుమాంజలి.

ఈనెల వరద బాధితుల సహాయార్థం మన వారు చేసిన కృషి ఎంతైనా అభినందనీయం, శ్లాఘనీయం.

ఇది ఒక మార్పు కి నాంది.

విజయవాడలో ఉన్న మన కుల నాయకులు సమిష్టిగా సేకరించి కుల బంధువులు ఎవరైతే వరద బాధితులు ఉన్నారో వారిని గుర్తించి, ఇంటి ఇంటి కు వెళ్లి వారికి తోడుగా సహాయం నిలబడ్డారు. అంతేగాక రాష్ట్రంలో పలు చోట్ల నుంచి పలు సంఘాల నుంచి సహాయ సహకార సహకారాలు నిత్యవసర వస్తువులు మరియు నగదు రూపంలో ఇవ్వడం జరిగింది. ఇటువంటి సహాయం చేసిన ప్రతి ఒక్కరికి లేఖ తరపున అభినందనలు ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాం.

ఈ నెలలో లేఖ లో దాదాపు 17 సహాయ కార్యక్రమాలు కవర్ చేసాము. అవి మీరు ఒకసారి చదివి ప్రతి ఒక్కరికి వీలైనంతవరకు వ్యక్తిగతంగా అభినందనలు తెలియజేయగలరు. దీనివల్ల మనకు వ్యక్తిగత సంబంధాలు ఏర్పడడమే కాకుండా సహాయ సహకారాలు చేసిన వారికి కొండంత బలం ఇస్తుంది. ఇంకా ముందుకు పోవడానికి ఇటువంటి మార్పు ప్రతి చోట మనకు కనిపించాలని ఆశిద్దాం. ఇది కుల ఐక్యతకు సమిష్టి కార్యాచరణకు బయటి నుంచి చూసే వారికి కుల ప్రాముఖ్యత మరియు కుల విశిష్టత తెలియజేస్తుంది.

ఇకపోతే కార్తీకమాసం ఇంకొక నెలరోజులు పైగా ఉంది అనగానే వనభోజనాల ఆహ్వానాలు మొదలైనాయి. ప్రతి జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో, గ్రామస్థాయిలో ఉన్న కుల నాయకత్వం అందరూ సమిష్టిగా కృషి చేసి ఈ వనభోజనాలను విజయవంతం చేస్తారని, ఎన్ని గ్రూపులు ఉన్నా, ఎన్ని విభేదాలు ఉన్న అగ్ర నాయకులు సమిష్టిగా కృషిచేసి ఒక ప్రదేశంలో ఒకేరోజు అందరూ పెట్టుకుండా, వేరే వేరే రోజుల్లో పెట్టి మన కుల బంధువుల కలియకకు పరిచయ వేదికగా కావాలని చెప్పి, ఎవరైతే ముందర ప్రకటన విడుదల చేశారో వారికి ఆ రోజుకి వనభోజనాలు వదిలి, మిగతా రోజులలో మనం ఏర్పాటు చేసుకుని కుల బంధువులను కొత్త పరిచయాలను కొత్త సంబంధాలను మనకుల బంధువులు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఇవ్వగలరని లేఖ వినతి.

అగ్రనాయకత్వము ఒక ఎగ్జాంపుల్ క్రియేట్ చేస్తూ మన భావి పౌరులు సంఘాలలో కూడా తమ వంతు పాత్ర పోషించి ముందు వరుసలో నిలబడేటట్టు చేయాలని యావత్తు శిష్టకారణ సమాజం కోరుకుంటుంది.

ఇకపోతే "లేఖ ఏన్యువల్ అవార్డ్స్" అని శిష్టకరణ ఐక్యవేదిక వారు, వివిధ కేటగిరీలలో విశిష్ట సేవలను అందించిన విశిష్ట శిష్టకరణాలకు ఎనిమిది కేటగిరీ లో అవార్డ్స్ ఎంపిక కు ప్రకటన చేసింది. దీనికి ఎంతో సమయం, కృషి ని వెచ్చించి ముందుకు సాగుతుంది. దీనికి మీరు ప్రతి ఒక్కరు నామినేట్ చేసి మన వారిని మరింత ముందుకు సాగిపోయేలాగా మరియు వారిని చూసి మిగతావారు ముందుకు వచ్చి మన కులం అగ్రగామిగా సమాజంలో నిలబడేటట్టు చేయాలగాలి.

ఇక పండగల సీజన్ వచ్చేసింది. మాకు అందినవరకు మనవారి వినాయక మహోత్సవాలు ను పొందుపరచాము. అలాగే ఈ నవరాత్రులు, దసరా సంబరాలు అంగరంగవైభవంగా, పిల్ల పాపాల తో అష్ట అశ్వర్యాల తో జరుపుకోవాలని సమస్త శిష్టకరణాలు కు లేఖ బృందం దసరా శుభాకాంక్షలు తెలియచేస్తూ ...

*- జన్నుమహంతి వెంకట చంద్రబాబు*

# ముఖాముఖీ

## అతని హోదా, పరపతి... మన సమాజానికి చేయూత

అన్నింటినీ చూసిన ఒక ప్రముఖ జర్నలిస్ట్ మన మధ్య ఉన్నాడని తెలిసి లేఖ చాలా ఆశ్చర్యపోయింది! అతను ఆల్ ఇండియా రేడియో (AIR) మరియు ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (PTI)తో అనుబంధం కలిగి – లోక్‌సభ, రాజ్యసభ కార్యకలాపాలు అన్ని పార్లమెంటు సమావేశాల నుండి అర డజను మంత్రిత్వ శాఖల వ్యవహారాల వరకు; అర డజను రాష్ట్రాల్లో జరుగుతున్న సంఘటనల నుండి రాష్ట్రపతిలు, ఉపాధ్యక్షులు మరియు ప్రధానమంత్రులతో పాటు పలు దేశాల పర్యటనలకు వెళ్లేటప్పుడు అతని నివేదికల వరకు – వ్యాఖ్యానాలు మరియు పత్రికా సమీక్షలను అందిస్తుంటారు. రాజకీయ వర్గాల్లో ఆయన చేరువ మరియు పలుకుబడి వల్ల ఎంపీలు, మంత్రులతో పాటు ప్రధానమంత్రి తో కూడా అధికారానికి సంబంధించిన కారిడార్లలో శిష్టకరణం నాయకులు కూడా నడవగలిగారు. ఆ మహనీయుడు **శ్రీ వెంకుమహంతి మోహన్ రావుతో** మేం జరిపిన సంభాషణను మీకు అందిస్తున్నాము.

**మీ విద్య మరియు వృత్తి గురించి మాకు చెప్పండి.**

నేను ఇచ్చాపురం పట్టణంలో 12వ తరగతి వరకు చదివాను, బెర్హంపూర్ ఖల్లికోట్ కళాశాలలో BA మరియు UPSC నుండి స్టెనోగ్రఫీ చేశాను. బెర్హంపూర్ కాలేజీ నుండి BJMC (బ్యాచిలర్ ఆఫ్ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్) మరియు MA (ఇంగ్లీష్) పూర్తి చేసాను.

నేను కాలేజీ టాపర్‌గా ఉన్నందున, ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్ మరియు P&T డిపార్ట్‌మెంట్ నుండి డైరెక్ట్ అపాయింట్‌మెంట్ పొందాను. P&T లో కొంతకాలం పనిచేసి, ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాలో చేరి భువనేశ్వర్ మరియు ఢిల్లీలో పనిచేశాను. దేశంలో మొబైల్ ఫోన్ సేవలను ప్రవేశపెట్టిన సమయంలో, నేను హైదరాబాద్‌లోని JTMOBILESకి మీడియా అడ్వైజర్‌గా దేశం మొత్తం కవర్ చేశాను. తర్వాత న్యూస్ ఫీడ్ ఎడిటింగ్ కోసం ఆల్ ఇండియా రేడియో, ఢిల్లీకి మారాను.

**మీ విశిష్టమైన కెరీర్ నుండి మాకు కొన్ని ముఖ్యాంశాలను అందించండి.**

నేను మాల్దీవులు, రోమ్, సింగపూర్, మారిషస్, ఆస్ట్రేలియా, బాలి మరియు భూటాన్ మొదలైన దేశాలను రాష్ట్రపతి, ఉపాధ్యక్షుడు లేదా ప్రధాన మంత్రులతో కలిసి సందర్శించాను.

నేను ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోలో శాశ్వత సభ్యుడిని మరియు 2023లో వెటరన్ జర్నలిస్ట్ గౌరవాన్ని అందుకున్నాను.

PTI ఎంప్లాయీస్ కోప్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ వ్యవస్థాపక అధ్యక్షుడిని మరియు గ్రేటర్ నోయిడా, UPలో జర్నలిస్టుల కోసం హౌసింగ్ కాలనీ నిర్మాణంలో కీలకపాత్ర పోషించాను. నేను న్యూ ఢిల్లీలోని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియాలో కూడా సభ్యుడిని.

**మన శిష్టకరణం సంఘాని కి మీరు చేసిన శ్లాఘనీయమైన సేవకు పేరు పొందారు . కొన్ని వివరాలను పంచుకోగలరా?**

గత 30-35 సంవత్సరాలుగా, నేను అధ్యక్షుడు దివంగత SVR మూర్తి పట్నాయక్ మరియు సెక్రటరీ దివంగత AVJ పట్నాయక్ నేతృత్వంలో బెర్హంపూర్ శిష్టకరణ సమాజ్, ఒడిషా స్టేట్ SK సమాజ్ మరియు ఆల్ ఇండియా శిష్టకరణ అసోసియేషన్‌తో అనుబంధం కలిగి ఉన్నాను. నేను ఏకగ్రీవంగా ఎన్నికై AISKA ఉపాధ్యక్షుడిగా పనిచేశాను. BC-D కేటగిరీలో శిష్టకరణాలను చేర్చడం కోసం AP రాష్ట్ర ప్రభుత్వానికి మరియు వివిధ కమీషన్‌లకు సమర్పించడానికి డాక్యుమెంటేషన్ యొక్క అన్ని గ్రౌండ్ వర్క్‌లలో నేను పాలుపంచుకున్నాను.



న్యూఢిల్లీలో ఉన్న AISKA ప్రతినిధిగా, ప్రధానమంత్రి, సామాజిక న్యాయ మంత్రి, పార్లమెంటు సభ్యులు మరియు జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ మరియు వారి అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేయడంలో మా లాబీయింగ్ ప్రయత్నాలకు నేను సహకరించగలిగాను. ముఖ్యముగా, దివంగత AVJ పట్నాయక్, స్వర్గీయ కృష్ణమూర్తి పట్నాయక్, పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారు, డబ్బీరు వెంకటకృష్ణారావు గారు మరియు వారి బృందాల కృషికి తోడ్పడగలిగాను.

| | |
|---|---|
| **తండ్రి** | : దివంగత వి.భీమలింగం పట్నాయక్ |
| **తల్లి** | : దివంగత వి. (రఘుపాత్రుని) దమయంతమ్మ |
| **భార్య/భర్త** | : దివంగత వి. (సదాశివుని) సరళా దేవి |
| **కుమారులు** | : వి రాజశేఖర్, వి ఆనంద్ |
| **స్వస్థలం** | : కోటబొమ్మాళి |

**మన సంఘాల కి ఏదైనా సందేశం ఉందా?**

శిష్టకరణాల యువత కులాంతర వివాహాలు సాధ్యమైనంతవరకు చేసుకోకూడదు.

**శిష్టకరణం లేఖ డిజిటల్ మాస వార్తా పత్రిక పై మీ ఏమైనా వ్యాఖ్యలు ఉన్నాయా? ?**

వార్తలను మరియు అభిప్రాయాలను వ్యాప్తి చేయడంలో లేఖ మాసపత్రిక మన సమాజానికి చాలా సహాయకారిగా ఉంటుంది.

ఒడిశా, ఛత్తీస్‌గఢ్, హైదరాబాద్, విజయవాడ, ఖోర్దా, భిలాయ్, బిలాస్‌పూర్, బెర్హంపూర్ మొదలైన ప్రాంతాలలో శిష్టకరణం జాతీయ సమావేశాల కోసం దూర ప్రయాణాలు చేసిన శ్రీ మోహనరావుకు మన సమాజ సంక్షేమం పట్ల ఉన్న మక్కువ నిరూపిస్తుంది. BC-D మరియు OBC వంటి ముఖ్యమైన విషయాలలో అతని సలహాలు ఎప్పుడూ తీసుకోవడం జరుగుతుంది. అతని హోదా, పరపతి మరియు తోటి సంఘ సభ్యుల పట్ల ఆయనకున్న ప్రేమ నుండి మన సమాజం మరింత ప్రయోజనం పొందాలని లేఖ ఆశిస్తోంది. అతనికి శుభాకాంక్షలు అందచేస్తుంది.

*- ముఖాముఖీ: సదాశివుని లక్ష్మణరావు*

*- సేకరణ: జన్నుమహంతి వెంకట చంద్రబాబు*

*- సంకలనం: శేఖరమంత్రి నరహరినాథ్*

# బహిరంగ వేదిక

## విదేశాలకు వెళ్లే భారతీయ పౌరులకు ఇది చాలా ముఖ్యమైన సమాచారం

విదేశాలకు వెళ్లే భారతీయులకు కొత్త పన్ను క్లియరెన్స్ సర్టిఫికేట్ ఆవశ్యకతను అర్థం చేసుకోవడం.

2024 అక్టోబర్ 1 నుండి కొత్త ప్రభుత్వ చట్టాల ప్రకారం, టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్ అవసరం. కొత్త ఎగ్జిట్ నియమాలు మరియు బ్లాక్ మనీ చట్టంలోని మార్పుల ప్రభావాలను తెలుసుకోండి. మీ ప్రయాణం సాఫీగా సాగడానికి సమాచారం తీసుకోండి. 2024 అక్టోబర్ 1 నుండి, భారత ప్రభుత్వము దేశం విడిచి వెళ్లడానికి ముందు, అన్ని భారతీయ పౌరులూ టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్ (TCC) పొందాలి. ఈ చర్య పన్ను బాధ్యతలను పాటించడం మరియు పన్ను ఎగవేతను నివారించడం లక్ష్యంగా ఉంది.

కొత్త నియమాల ముఖ్యాంశాలు

1. టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్ ఎవరికి అవసరం?

ప్రయాణ ఉద్దేశ్యాల పరంగా (వ్యాపారం, పర్యాటకం, విద్య, మొదలైనవి) అన్ని భారతీయ పౌరులూ దేశం విడిచి వెళ్లడానికి ముందు TCC పొందాలి.ఈ అవసరం మొదటి సారి ప్రయాణించేవారికి, తరచుగా ప్రయాణించే వారికి కూడా వర్తిస్తుంది.

2. టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్ ఉద్దేశంTCC యాత్రికుడు ఏ పన్ను బకాయి లేకుండా ఉండే నిర్ధారణను చేస్తుంది. ఇది అన్ని బకాయిలు మరియు రిటర్న్లు, ఆదాయపు పన్ను శాఖతో నమోదు చేసేందుకు మరియు క్లియర్ చేయబడినట్లు నిర్ధారిస్తుంది.

3. టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్ ఎలా పొందాలి?

అప్లికేషన్ ప్రాసెస్: ప్రయాణికులు ఆదాయపు పన్ను శాఖ యొక్క ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా లేదా నిర్దేశిత పన్ను కార్యాలయాలలో TCC కోసం దరఖాస్తు చేయాలి.

విదేశాలకు వెళ్లే భారతీయులకు కొత్త పన్ను క్లియరెన్స్ సర్టిఫికేట్ ఆవశ్యకతను అర్థం చేసుకోవడం. అవసరమైన పత్రాలు: దరఖాస్తుదారులు గుర్తింపు ధ్రువీకరణ (ఉదా: PAN కార్డు, పాస్‌పోర్ట్), తాజా పన్ను రిటర్న్లు, మరియు పన్ను అధికారులచే పేర్కొన్న ఇతర పత్రాలను సమర్పించాలి.

ప్రాసెసింగ్ సమయం: సాధారణంగా కొన్ని వారాల్లో సర్టిఫికేట్ ప్రాసెస్ చేయబడుతుంది, కానీ ఆలస్యం నివారించడానికి ప్రయాణ తేది ముందు చాలానే ముందుగా దరఖాస్తు చేయాలని సలహా ఇవ్వబడుతుంది.

4. ఖర్చు మరియు చెల్లింపు కాలం: TCC అప్లికేషన్ ప్రాసెసింగ్ కోసం ఒక స్వల్ప రుసుము ఉండవచ్చు.

సర్టిఫికేట్ ఒక నిర్దిష్ట కాలానికి చెల్లుతుంది, సాధారణంగా అప్లికేషన్‌లో పేర్కొన్న ప్రయాణ కాలానికి సరిపోతుంది.

5. అనుమతించని వారికి జరిమానాలు

TCC పొందకుండానే దేశం విడిచి వెళ్లే ప్రయాణికులు జరిమానాలు చెల్లించాల్సి రావచ్చు, తదుపరి ప్రయాణంపై ఆంక్షలు కూడా రావచ్చు. ఎయిర్‌లైన్స్ మరియు ఇమిగ్రేషన్ అధికారులు ఈ అవసరాన్ని అమలు చేస్తాయి, మరియు అనుమతించని ప్రయాణికులు విమానాలను ఎక్కే అవకాశం లేకుండా ఉండవచ్చు.భారతదేశం నుండి విదేశాలకు ప్రయాణం కోసం టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్ ఎలా పొందాలి కొత్త నియమాలను పాటించడానికి, అన్ని భారతీయ పౌరులూ విదేశాలకు వెళ్లడానికి ముందు టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్ (TCC) పొందాలి. ఈ మార్గదర్శకంలో సర్టిఫికేట్ పొందడానికి దశల వారీ ప్రక్రియ, అవసరమైన పత్రాలు, దరఖాస్తు విధానాలు మరియు సాఫీగా ప్రాసెస్ కోసం చిట్కాలు పొందుపరచబడ్డాయి.

టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్ పొందడానికి దశల వారీ గైడ్

1. అర్హత తనిఖీ చేయండి

మీ ప్రయాణ పథకాలు మరియు ప్రస్తుత నియమాల ఆధారంగా TCC పొందాల్సిన అవసరం ఉందని నిర్ధారించుకోండి.

2. అవసరమైన పత్రాలను సిద్ధం చేయండి

PAN కార్డు: ఆదాయపు పన్ను శాఖచే జారీ చేయబడిన పర్మనెంట్ అకౌంట్ నంబర్ కార్డు, పాస్‌పోర్ట్: సంబంధిత ప్రయాణ వివరాలతో చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్. తాజా పన్ను రిటర్నులు: గత కొన్ని సంవత్సరాలుగా నమోదు చేసిన ఆదాయపు పన్ను రిటర్న్ల యొక్క ప్రతులు. బకాయిలు లేవు అని ధృవీకరణ: మీ పన్ను అధికారులచే జారీ చేయబడిన No Dues Certificate వంటి బకాయిలు లేవని నిర్ధారించే పత్రాలు.

ప్రయాణ వివరాలు: మీ ప్రయాణ పథకాలు, విమాన టికెట్లు మరియు వసతి వివరాలు వంటి ఆధారాలు.

3. ఆదాయపు పన్ను శాఖ యొక్క ఆన్‌లైన్ పోర్టల్ సందర్శించండి

అధికారిక ఆదాయపు పన్ను శాఖ వెబ్‌సైట్ https://www.incometaxindia.gov.in కు యాక్సెస్ చేయండి.

టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్ పొందడానికి విభాగానికి వెళ్ళండి.

4. అప్లికేషన్ ఫారమ్‌ను పూర్తి చేయండి

ఆన్‌లైన్‌లో TCC అప్లికేషన్ ఫారమ్ పూర్తి చేయండి.

వ్యక్తిగత వివరాలు, పన్ను సమాచారం మరియు ప్రయాణ పథకాలను సహా అవసరమైన సమాచారాన్ని సరిగ్గా మరియు పూర్తిగా అందించండి.

5. మద్దతు పత్రాలను సమర్పించండి. అప్లికేషన్ ఫారమ్‌లో పేర్కొన్న పత్రాలను అప్‌లోడ్ చేయండి.

అన్ని పత్రాలు స్పష్టంగా మరియు స్పష్టంగా ఉండేలా చూడండి.

6. అప్లికేషన్ ఫీజు చెల్లించండి

అనువర్తించే పక్షంలో, ఆదాయపు పన్ను శాఖ పోర్టల్‌లో ఆన్‌లైన్ చెల్లింపు గేట్‌వే ద్వారా స్వల్ప అప్లికేషన్ ఫీజును చెల్లించండి.

మీ రికార్డుల కోసం చెల్లింపు రశీదు సేవ్ చేయండి.

7. అప్లికేషన్‌ను సమర్పించండిూర్తి అప్లికేషన్ ఫారమ్ మరియు జతచేసిన పత్రాలను సమీక్షించండి. అప్లికేషన్‌ను ఆన్‌లైన్‌లో సమర్పించండి మరియు ట్రాకింగ్ కోసం రిఫరెన్స్ నంబర్‌ను నోట్ చేయండి.

8. అప్లికేషన్ స్థితిని ట్రాక్ చేయండి

మీ అప్లికేషన్ స్థితిని ఆదాయపు పన్ను శాఖ పోర్టల్‌లో ట్రాక్ చేయడానికి రిఫరెన్స్ నంబర్‌ను ఉపయోగించండి.

పన్ను అధికారులచే ఏదైనా అదనపు అవసరాలు లేదా కమ్యూనికేషన్స్ కోసం రెగ్యులర్‌గా తనిఖీ చేయండి.

9. టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్ పొందండిఅప్లికేషన్ ప్రాసెస్ చేయబడిన తర్వాత, మీకు TCC లభిస్తుంది.సర్టిఫికేట్ మీ నమోదు చేసిన ఇమెయిల్ చిరునామాకు పంపబడుతుంది లేదా ఆదాయపు పన్ను శాఖ పోర్టల్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

10. సర్టిఫికేట్ ప్రింట్ చేయండి మరియు తీసుకువెళ్ళండి

TCC యొక్క ప్రతిని ప్రింట్ చేయండి మరియు మీ ప్రయాణ పత్రాలతో ఉంచండి.

మీ ప్రయాణ సమయంలో ఎయిర్‌లైన్స్ లేదా ఇమిగ్రేషన్ అధికారులచే అడిగినప్పుడు సర్టిఫికేట్‌ను ప్రదర్శించండి.

సాఫీగా ప్రాసెస్ చేయడానికి చిట్కాలు_

1.ముందుగానే అప్లై చేయండి: ఆలస్యాలకు తగిన సమయానికి ముందుగా అప్లికేషన్ ప్రాసెస్ ప్రారంభించండి.

2.ఖచ్చితత్వం: తిరస్కరణలు లేదా ఆలస్యాలు నివారించడానికి సమర్పణకు ముందు అన్ని సమాచారం మరియు పత్రాలను డబుల్ చెక్ చేయండి.


3.తాజా సమాచారంతో ఉండండి: ఆదాయపు పన్ను శాఖ వెబ్‌సైట్‌ను రెగ్యులర్‌గా సందర్శించడం ద్వారా నియమాలలో లేదా అప్లికేషన్ విధానాలలో ఏదైనా మార్పులను ట్రాక్ చేయండి.

4.కట్టుబడి పాటించండి: TCC కోసం అప్లికేషన్ సమస్యలు నివారించడానికి మీ పన్ను రిటర్నులను రెగ్యులర్‌గా సమర్పించండి మరియు ఏ బకాయిలు ఉన్నాయో వెంటనే క్లియర్ చేయండి.

5.కొత్త నియమాల ప్రకారం భారతీయ పౌరులు విదేశాలకు ప్రయాణించడానికి టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్ పొందడం తప్పనిసరి. ఈ మార్గదర్శకాన్ని అనుసరించడం ద్వారా, మీరు అప్లికేషన్ ప్రాసెస్‌ను సమర్థవంతంగా నావిగేట్ చేయవచ్చు మరియు సాఫీగా ప్రయాణ అనుభవాన్ని నిర్ధారించవచ్చు.

# బహిరంగ వేదిక

## EWS సర్టిఫికేటు మార్గదర్శకాలు


भारत का राजपत्र
The Gazette of India
असाधारण
EXTRAORDINARY
भाग II — खण्ड 1
PART II — Section 1
प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
No. 3] NEW DELHI, SATURDAY, JANUARY 12, 2019/PAUSHA 22, 1940 (SAKA)
Separate paging is given to this Part in order that it may be filed as a separate compilation.
MINISTRY OF LAW AND JUSTICE
(Legislative Department)
New Delhi, the 12th January, 2019/Pausha 22, 1940 (Saka)
The following Act of Parliament received the assent of the President on the 12th January, 2019, and is hereby published for general information:—
THE CONSTITUTION (ONE HUNDRED AND THIRD AMENDMENT) ACT, 2019
[12th January, 2019.]
An Act further to amend the Constitution of India.
Be it enacted by Parliament in the Sixty-ninth Year of the Republic of India as follows:—
1. (1) This Act may be called the Constitution (One Hundred and Third Amendment) Act, 2019.
(2) It shall come into force on such date as the Central Government may, by notification in the Official Gazette, appoint.
2. In article 15 of the Constitution, after clause (5), the following clause shall be inserted, namely:—
"(6) Nothing in this article or sub-clause (g) of clause (1) of article 19 or clause (2) of article 29 shall prevent the State from making,—

1) ఆదాయపరిమితి దాటినవారికి ఇవ్వరు

2) ఇది ప్రతిసంవత్సరమూ తీసుకోవాలి

3) EWS సర్టిఫికేటు కేంద్రప్రభుత్వ ఉద్యోగాలకు, కాలేజీ సీట్లకు మాత్రమే వర్తిస్తుంది. ఏ.పి., తెలంగాణా రాష్ట్ర ఉద్యోగాలకు, కాలేజీ సీట్లకు వర్తించదు. బిసి-డి సర్టిఫికేటు మాత్రమే వర్తిస్తుంది.

4) EWS సర్టిఫికేటులో SISTAKARANAM-OC అని మాత్రమే ఇస్తారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు, అడ్మిషన్లకే వర్తిస్తుంది..

కొంతమంది తహశీల్దారులు జారీచేసిన సర్టిఫికేట్లు ధృవీకరణ కు అడిగితే, నా మొబైల్ నెంబర్ కు ఫోన్ చేయగలరు. ఇవి చూపండి మోడల్ కోసం.

*- సదాశివుని లక్ష్మణరావు*

*92477 83307*

## మిత్రులతో "మన్యం ధీరుడు" వీక్షణ, గీత రచయిత శ్రీ శివాజీ కి చిరు సన్మానం

20/09/2024 విడుదల అయిన 'మన్యం ధీరుడు అల్లూరి సీతారామరాజు ' చిత్రాన్ని పార్వతీపురం పద్మశ్రీ థియేటర్ లో చూశాం. మన శిష్టకరణ ప్రముఖులు శ్రీ ఆర్.వి.వి సత్యనారాయణ (ఆర్ అంటే రేగులవలస) టైటిల్ పాత్రలో నటించడమే కాకుండా ఈ సినిమాను ఆర్.వి.వి.పిక్చర్స్ బ్యానరు కింద తానే నిర్మించడం విశేషం. సత్యనారాయణ నిండైన విగ్రహం ఈ పాత్రకు చక్కగా సరిపోయింది. రంగస్థల నటనలో వున్న అనుభవంతో ఈయన తన పాత్రను సమర్ధవంతంగా పోషించారు. మరీ ముఖ్యంగా ఈతని కంఠంలోని స్పష్టత, డైలాగ్ మాడ్యులేషన్ పాత్రతో మనం ట్రావెల్ చేసేలా చేస్తాయి.

మా మిత్రులు తుంబలి శివాజీ రాసిన 'నమోస్తుతే నమోస్తుతే..' అనే పాట చిత్రానికి హైలెట్ గా నిలిచింది. గీతరచయిత తుంబలి శివాజీ, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలయిన శ్రీ నారంశెట్టి ఉమామహేశ్వరరావు, బెలగాం భీమేశ్వరరావు పాటు సాహితీమిత్రులు మార్కొండ నూకంనాయుడు, గుడ్ల అమ్మాజీ, వంజరాపు శేషు, ప్రబోధ్, డొల్లు జీవన్ లతో కలిసి ఈ సినిమాను చూడడం సంతోషాన్ని ఇచ్చింది. ముఖ్యంగా సినిమా ప్రారంభానికి ముందు మిత్రులు శివాజీ సన్మానించుకోవాలనే ఆలోచన చేసిన శ్రీ నారంశెట్టి ఉమామహేశ్వరరావు ధన్యవాదములు.

మిత్రులు శివాజీ గారికి అభినందనలు.

పక్కి రవీంద్రనాథ్

ప్రముఖ కవులు, రచయిత సాహితీవేత్త, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత

పార్వతీపురం

20-9-2024



# ఆలంబన క్షేత్రం

## శిష్టకరణం యువత, ఫౌండేషన్ వరద సహాయ విరాళం

శిష్టకరణం యువత మరియు శిష్టకరణం ఫౌండేషన్ పిలుపుమేరకు 106 మంది శిష్టకరణాలు ఎంతో సహృదయంతో 66 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. "ప్రజాభిష్టం మేరకు అందులో 40 వేల రూపాయలు 20 కుటుంబాలకు, కుటుంబానికి 2000 చొప్పున, విజయవాడలో బుడమేరు వాగు పొంగి వరదలో సర్వం కోల్పోయిన మన కుటుంబ సభ్యులకు, మీ అందరి తరపున మేము వారి ఇంటికి వెళ్లి, వారిని ఓదార్చి, వారితో మాట్లాడి, వారికి అండగా ఉంటాము అని తెలియజేస్తూ వారికి ఉడతా భక్తిగా డబ్బులు అందజేయడం జరిగింది. వారి కళ్ళల్లో ఆనందం చెప్పనలవి కానిది." అని మానాపురం సురేష్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా శ్రీ బెహరా శ్రీనివాస పట్నాయక్, శ్రీ శేఖర్ మంత్రి జగదీష్ కుమార్ గాజువాక, శ్రీ బూరగాయల శివరామకృష్ణ, శ్రీ మానాపురం సురేష్ కుమార్ ప్రత్యక్షంగా పాల్గొన్నారు. పరోక్షంగా దాతలు అందరూ మాతో ఉన్నారు అని భావించి వారి పేర్లన్నీ చదివి వినిపించారు. విజయవాడలో కే.ఎల్ పురం, రాజరాజేశ్వరి పేట, సింగ్ నగర్ మొదలైన బస్తీలకు వెళ్లి, అక్కడ పరిసరాలను ప్రత్యక్షంగా చూసి, అందరు దయార్ద హృదయంతో అందజేసిన సొమ్మును వారికి అందించడం జరిగింది.

ఈ ప్రయాణం మొత్తానికి ఆయన ఖర్చును కేవలం శిష్టకరణం యువత మరియు ఫౌండేషన్ సభ్యులే భరించారు. దాతలు ఇచ్చిన డబ్బులు పూర్తిగా వరద బాధితులకు మరియు సీఎం రిలీఫ్ ఫండ్కు మాత్రమే అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్యంగా చెప్పుకోదగ్గ విషయం విజయవాడ వాస్తవ్యులు బి.జె.పి జిల్లా ప్రధాన కార్యదర్శి, శిష్టకరణం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ బి.ఎస్.కే పట్నాయక్, శిష్టకరణం సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ శ్రీ ఆక్కు మహంతి రాజా, శ్రీ వీనం శ్రీనివాస్ సహాయ సహకారాలతో విజయవాడ వీధుల్లో మన కుటుంబ సభ్యులను కలిసి ఈ సహాయం అందడం జరిగింది. ఈ ముగ్గురికి శ్రీ మానాపురం సురేష్ ధన్యవాదములు తెలిపారు.



మిగిలిన 26 వేల రూపాయలకి, 4 వేలు కలిపి శిష్టకరణం యువత మరియు ఫౌండేషన్ తరపున 30 వేల రూపాయలు సీ.ఎం రిలీఫ్ ఫండ్ కు అందజేయాలని నిర్ణయించుకున్నారు.

# ఆలంబన క్షేత్రం

## కృష్ణా జిల్లా సంఘానికి విరాళాలు పంపిన దాతల వివరాలు వెల్లడించిన శ్రీ బి.ఎస్.కె పట్నాయక్

మొట్ట మొదటగా 2-9-2024 నాడు మన శిష్టకరణ సభ్యులందరిని విజయవాడలో శిష్టకరణ వరద బాధితుల సహాయం కోసం తమకు తోచినంత విరాళాలిమ్మని కోరుతూ వాట్సాప్ గ్రూపుల్లో మెసేజ్ ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం తరపున పెట్టడం జరిగింది. దానికి స్పందించి వెంటవెంటనే తమ విరాళాలను కృష్ణాజిల్లా శిష్టకరణ సంఘం ప్రధాన కార్యదర్శినయిన నాకు పంపించారు. వారందరికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. 2 -9-2024 నుండి నా ఫోన్ పేనెంబరుకి 9290834533 విరాళాలు పంపించిన వారి వివరాలు దిగువ తెలియపర్చుతున్నాను. (విరాళం పంపించి లిస్టులో పేరులేనివారు నాకు తెలియపరచగలరు.)



దాతల లిస్టు:

1) పార్వతీపురం శిష్టకరణ సంఘం వారు “మన వాళ్ళకు మన సాయం” వారు, శ్రీ జయబాబుగారు మరియు శ్రీ పక్కిరవీంద్రగారు.. రూ 12,000/-

2) శ్రీకాకుళం జిల్లా శిష్టకరణ సంఘం వారు, శ్రీ సదాశివుని కృష్ణ గారి ద్వారా.. రూ 11,500/-

3) సదాశివుని లక్ష్మణరావు, దీపక్ కుమార్ ద్వారా.. రూ 1,000/-

4) శ్రీమతి కుప్పిలి కీర్తి పట్నాయక్ గారు.. రూ 2,000/-

5) శ్రీ శాంత కుమార్ గారు.. రూ 1,500/-

6) శ్రీ చిలకలపల్లి రమేష్ గారు.. రూ2,000/-

7) శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు, అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం.. రూ 2,000/-

8) శ్రీ నర్సిపురం గోపాలకృష్ణగారు.. రూ 500/-

9) శ్రీ సి.హెచ్ యుగంధర్ పట్నాయక్.. రూ 1,000/-

10) శ్రీ వెంకట్ ఆనంద్ కుమార్ గారు.. రూ 1,006/-

11) శ్రీ ఉరిటి జగన్నాథం గారు.. రూ 500/-

12) శ్రీ గొడబ ప్రభాకర్ దాస్ గారు... రూ 500/-

మొత్తం, రూ 35,506/-

వరదబాధితులకు సహాయపడడంలో నేను 31-8-2024 నుండి నిరంతరం నిమగ్నమైయున్నాను. మన శిష్టకరణ బాధిత కుటుంబాల ఇళ్ళకు వెళ్ళి నిత్యావసరాలు అందించడం జరిగింది. కీ.శే బలివాడ రామారావు ట్రస్టు ద్వారా కూడా సుమారు రూ 50,000/- సరుకులను, పారిశుధ్య కార్మికులకు, ఇతర వర్కర్స్ కు, మరియు మన శిష్టకరణ బాధితులకు అందించడం జరిగింది. మరోసారి మన శిష్టకరణ వదాన్యులందరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

బలివాడ శివకుమార్ పట్నాయక్
ప్రధానకార్యదర్శి
కృష్ణాజిల్లా శిష్టకరణ సంఘం
విజయవాడ
17-9-2024

## గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించిన శ్రీ అవిలాల



చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని గారి స్ఫూర్తితో, కరణం శిష్టకరణం ఐక్యవేదిక కన్వీనర్ బి.ఆర్.ఎం పాత్రో గారి ఆదేశానుసారం, ఇటీవల వచ్చిన వరదల వల్ల అతలాకుతలమైన విజయవాడ నందు సహాయ చర్యలు అందించుటకు, అవిలాల గ్రామ పంచాయతీ నుండి పంచాయతీ సిబ్బంది అయిన పార్దిబన్, పవన్ కుమార్, మదన్, జయరామయ్య, చెందిలి తిరుమలేష్ తదితరులు విజయవాడకు వెళ్లి, అక్కడే బస చేసి, సహాయ కార్యక్రమంలో పాల్గొన్నందుకు వారి సేవలను గుర్తించి వారిని ప్రోత్సహించడం కోసం వారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అవిలాల శ్రీధర్ మాట్లాడుతూ వరద బీభత్సానికి చేపట్టిన సహాయ చర్యలలో భాగస్వామ్యమై మేము సైతం అని ప్రభుత్వంతో మమేకమై పాల్గొన్న అవిలాల గ్రామ పంచాయతీ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. వారి సేవలను గుర్తించి సాంబశివరావు గారి ఆధ్వర్యంలో సన్మానం చేయడమైనది.

## శిష్టకరణ వరద బాధితులకు సాధికార సమితి నిత్యావసరాలు పంపిణి




తెలుగుదేశం శిష్టకరణ సాధికార సమితి కన్వీనర్ శ్రీ అక్కుమహంతి రాజా నిత్యావసర సరుకుల వాహనాలను జెండా ఊపి ప్రారంభించినారు. ఇందులో నిత్యవసర పచారీ సరుకులు 12 కేజీలు, కూరగాయలు 5 కేజీలు, 10 కేజీల సన్న బియ్యం, కిట్లు రూపంలో తయారు చేసి, విజయవాడలోనీ చిట్టినగర్ లో సమావేశం ఏర్పాటు చేసి కొన్ని కిట్లు పంపిణి చేయగా, మరి కొన్ని కుటుంబాలకు బందువుల ఇంటి వద్దకు వెళ్లి ప్రత్యక్షంగా వారికి అందించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ బలివాడ నాగేశ్వర రావు, విజయవాడ వాస్తవ్యులు బి.జె.పి నాయకులు శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్, గాజువాక నుండి విశాఖ శిష్టకరణ సాధికార సమితి పార్లమెంటరీ కన్వీనర్ శ్రీ బలివాడ సత్యారావు, గాజువాక నియోజక వర్గ కన్వీనర్ శ్రీ ప్రతాపరావు శ్రీనివాసరావు, స్టేట్ కమిటీ మెంబర్ శ్రీ బాసంగి తిరుపతిరావు, తూర్పు నియోజక కన్వీనర్ శ్రీ భాసురి శ్రీనివాసరావు, శ్రీకాకుళం జిల్లా కన్వీనర్ సదాశివుని వేంకటేశ్వరరావు, పెడన సంఘం సెక్రటరీ శ్రీ ఏలూరి శ్రీనివాసరావు, వీణం అయ్యప్ప, పట్టిసపు పవన్ కళ్యాణ్, తుమ్మలపాలెం సభ్యులు బండారులంక వేంకటేశ్వరరావు, నాంచారవు వీర భద్రరావు, మరియు తదితర శిష్టకరణ పెద్దలు, అలాగే ఇంతటి మంచి కార్యక్రమానికి ధన సహాయం చేసిన ప్రతి ఒక్క దాతలకు, తెలుగుదేశం పార్టీ శిష్టకరణం సాధికార సమితి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ శ్రీ అక్కుమహంతి రాజా పేరు పేరునా ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఆలంబన క్షేత్రం

## గౌరవ శిష్టకరణ సభ్యులందరి కి వరదబాధితులకు సహాయానికి అభ్యర్ధన

కృష్ణాజిల్లాలో ముఖ్యంగా విజయవాడ నగరంలోగత 50 సం.లో ఎన్నడూలేని విధంగా అధిక వర్షాలకారణంగా వరదలు సంభవించడం, ప్రజలందరూ ఇబ్బందిపడడం చూస్తున్నాము. మన కృష్ణాజిల్లా శిష్టకరణం సంఘం అధ్యక్షులు శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ గారు కూటమి అభ్యర్ధి శ్రీ సుజనా చౌదరిగారి ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా సహాయ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడం, ఆహార పొట్లాలందించడం తెలిసినదే. అయితే నిన్నటి నుండి శివకుమార్ పట్నాయక్ గారు నివాసముంటున్న వన్ టౌన్ లోకూడా వరద ఉధృతి పెరిగింది వారి అపార్టుమెంటు కూడా వరదలో చిక్కుకోవడం, కరెంటు లేకపోవడం వారు కూడా బోటుగురించి ఎదురుచూస్తున్నారు. ఈ రోజు బోటు అందుబాటులోకి వస్తే సురక్షితప్రాంతాలకు వారు వారి కుటుంబసభ్యులు, బంధువులు తరలే అవకాశముంది. తొందరగా వారు సురక్షితప్రాంతాలకు చేరుకోవాలని కోరుకుంటున్నాము.

దశాబ్దాలక్రితం వరదలసమయంలో కీ.శే బలివాడ రామారావుగారు కొన్ని వందల కుటుంబాలకు ఆశ్రయం కల్పించి భోజనాలు ఏర్పాటుచేసి సేవాతత్పరుడుగా పేర్గాంచారు. అటువంటి సేవాభావం ఉన్న వారికుమారుడు శ్రీ శివకుమార్ పట్నాయక్ గారు కూడా రెండురోజులు వరద బాధితులకు సేవలందించారు.

ఇటువంటి విపత్కరసమయంలో మనమందరమూ కృష్ణాజిల్లా శిష్టకరణ సంఘానికి సాయమందించాలని ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావుగారు మరియు కార్యవర్గసభ్యులు కోరుచున్నారు.

మీ సహాయాన్ని పంపించవలసిన ఫోన్ పే నెంబరు 9290834533 ( బలివాడ శివకుమార్ పట్నాయక్). ఈ విపత్కర సమయంలో కృష్ణాజిల్లా శిష్టకరణ సంఘానికి ఆర్ధికంగా ఆదుకుని వరద బాధిత శిష్టకరణ కుటుంబాలకు సహాయపడడానికి తోడ్పడాలి.

చిరుసాయంగా ఈరోజే అధ్యక్షులవారు రూ 2000/- పంపించడం జరిగింది.

సాయం పంపించిన వారు, వారు పంపించిన సాయం స్క్రీన్ షాట్ పంపుతూ వారిపేరు, ఊరు తెలియజేయవలసినదిగా శ్రీ శివకుమార్ పట్నాయక్ కోరుచున్నారు.

సహాయంపంపించవలసిన ఫోన్ పే నెం 9290834533.

*- పోలుమహంతి ఉమామహేశ్వరరావు*
*అధ్యక్షులు*
*ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం (63/1979)*
*మరియు కార్యవర్గసభ్యులు*
*2-9-2024*




## గురువుకు శ్రీ పక్కి ఉమా ద్వారా నెల నెల సహాయం

విశాఖ జిల్లా తగరపువలస కు చెందిన శ్రీ బగ్గాం వేణుగోపాల రావు (64) ప్రైవేటు స్కూల్ లో టీచర్ గా పనిచేస్తూ, ట్యూషన్స్ చెపుతూ, కుటుంబంలో ఆటుపోట్లు వలన ఒంటరిగా, తగరపువలస లో బతుకు సాగించేవారు. ఈ సమయంలో హై డయాబెటిస్ వ్యాధి రావడం వలన, చర్మం రంగు మారిపోవడం వలన, ప్రైవేటు స్కూల్ వారు వారి సర్వీస్ ను నిలుపు చేసేసారు. ఈ సమయంలో, దిక్కు తోచని స్థితిలో వున్న మాష్టారును, వారి పూర్వ విద్యార్థులు శ్రీ సద్గురు సేవాశ్రమం అనాథ ఆశ్రమంలో చేర్పించారు. నెలకు ₹4, 000/- వృద్ధాప్యపు పింఛను వస్తుంది. అయితే ఆ పించనులో ₹3, 000/- సేవాశ్రమం వారికి ఇవ్వడం తో వారి మందులు ఖర్చులు, షుగర్ మందులు, ఇన్సులిన్ ఇంజెక్షన్ లు కు మిగిలిన ₹ 1, 000/- చాలనందున, వారు, దీనావస్థలో మన సొసైటి కు, వారి పూర్వ విద్యార్థి అయిన శ్రీ పక్కి ఉమా మహేశ్వర రావు గారి ద్వారా తమ పరిస్థితి ను తెలియచేసారు.



నెలకు ₹ 2, 000/- చొప్పున వారి మందుల ఖర్చులు కోసం ఒక సంవత్సరం చేయూత అందించి, ఒక సంవత్సరం తరువాత తిరిగి వారి పరిస్థితిని సమీక్షించి తదుపరి చర్యలు తీసుకోవచ్చును అని నిర్ణయించడం జరిగింది.

₹2, 000/- విలువ చేసిన చెక్ 01.09.2024 న శ్రీ బగ్గాం వేణుగోపాల రావు కు మన హెల్పింగ్ హ్యాండ్స్ టీమ్ శ్రీ పక్కి ఉమా మహేశ్వర రావు, శ్రీ బాసూరి శ్రీనివాస రావు మరియు స్థానిక బంధువు శ్రీ పక్కి భాస్కర్ చేతుల మీదుగా అందించడం జరిగింది.

## పేదలకు అండగా 'మేమున్నాం సేవా సంస్థ' ఉంటుంది తోడుగా...



కృష్ణాజిల్లా పెడన పట్టణం 14 వ వార్డుకు చెందిన దొడ్డిపట్ల లక్ష్మి 60 సం..లు. అనారోగ్యం కారణంగా మరణించగా, వృత్తి రీత్యా బట్టలు ఉతికే పనిలో రోజు గడవటమే కష్టంగా మారిన ఆమె దీనస్థితిలో, కుటుంబ సభ్యుల ఆదరణ లేని ఆమె మరణం అత్యంత బాధాకరం. ఆపదలో ఆదుకునే పట్టణ పేద కుటుంబాలకు ఆపద్భందువైన 'మేమున్నాం సేవా సంస్థ' కి వారి బంధువులు తెలుపగా, తక్షణ చర్యలో భాగంగా సంస్థ ఫౌండర్ అండ్ ఛైర్మన్ శ్రీనివాస్ వీణం వారి ఆధ్వర్యంలో అవసరం మేరకు నగదు 4000/- లు అందించడం జరిగింది.

ఇంతటి క్లిష్ట పరిస్థితుల్లో, పట్టణమంత విషజ్వరాలు ప్రభలుతున్న తరుణంలో, అభాగ్య కుటుంబాలకు అండగా మేమున్నాం అని భరోసా ఇచ్చి, కార్యక్రమానికి సరపడ నగదు ఇచ్చి సహకరించడం, ఆపదలో ఉన్నవారికి అభయ హస్తం అందించిన సభ్యుల సేవను స్థానికులు కొనియాడటం విశేషం.

ఈ కార్యక్రమానికి సభ్యులు నల్ల సాయిబాబు, రాఘవ, కృపానందం, స్థానికులు, మిత్రులు వారి బంధువులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

ఇట్లు
శ్రీనివాస్ వీణం, ఫౌండర్ అండ్ ఛైర్మన్
మేమున్నాం సేవా సంస్థ, పెడన, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ 521366
9032272388

## శిష్టకరణం లిఫ్టింగ్ హ్యాండ్ 13 ఈవెంట్ జయప్రదం

శిష్టకరణం లిఫ్టింగ్ హ్యాండ్ 13 ఈవెంట్ కి గ్రూప్ సభ్యులైన శ్రీ కొట్టక్కి గోపాలకృష్ణ, శ్రీ బగ్గాం జోగారావు హాజరుతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. మన బంధువైన శ్రీమతి బగ్గాం కళ్యాణి గారికి, గ్రూపులో ఉన్న 38 మంది సభ్యుల నుంచి కలెక్షన్ అయిన 34,000/- రూపాయలు అమౌంటు, గ్రూప్ సభ్యులు మరియు అడ్మిన్ శ్రీ త్యాడ ప్రసాద్ పట్నాయక్ సమక్షంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా కళ్యాణి, శ్రీనివాస్ గార్లు శిష్టకరణం లిఫ్టింగ్ హ్యాండ్ గ్రూపు స్పందించి, వాళ్లకి సహాయం అందించినందుకు చాలా ఆనందపడుతూ, గ్రూప్ సభ్యులందరికీ మరియు అడ్మిన్ లకి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ 13వ ఈవెంట్ ని ఇంతటితో ముగించడం జరిగింది.




# ఆలంబన క్షేత్రం

## డా. అరికతోట కనకరాజు విరాళాలు

1) డాక్టర్ అరికతోట కనకరాజు (రిటైర్డ్ ప్రొఫెసర్, నైరా అగ్రి కళాశాల) గారు, శ్రీకాకుళం పట్టణంలోని శ్రీ బాబా పెద్ద మందిరం ఆధ్వర్యంలో సత్యసాయి దీన జనోద్ధరణ పథకం కింద చదువుతున్న MSc విద్యార్థి పి. తులసికి రూ. 10, 000/- విరాళం, ఆలయ అధికారులుధికారుల సమక్షంలో అందించారు.



2) డాక్టర్ అరికతోట కనకరాజు మరియు ఉమా వారు సత్యసాయి పెద్ద మందిరానికి రూ. 10,000/- విరాళం, శ్రీకాకుళం కన్వీనర్ మరియు మందిరం ఆధ్యాత్మిక



సమన్వయకర్తలు ఎం. నాగభూషణం, కంబ మురళీకృష్ణకు నగదు అందజేశారు. చవితి నుండి వినాయక చవితి కొరకు వినాయక ప్రతిమ కొనుగోలు చేయడానికి, మరియు 12.9.24 నుండి 16.9.24 వరకు 100 గంటల సాయి బజన ఖర్చుకు చేయడానికి వినియోగించడానికి ఈ మొత్తాన్ని అందజేశారు.

3) వరద బాధిత సహాయనిది కోసం ఐదు వేల రూపాయలు విరాళంగా అందజేశారు ఇది శిష్టకరణం ఫౌండేషన్ కు ఇచ్చారు.

4) శ్రీ కనకరాజు మనవడు పుట్టినరోజు సందర్భంగా మిక్సీ గ్రైండర్ ని శ్రీకాకుళం సాయి మందిరం సమీపంలోని ద్వారకానగర్‌లోని ఖ్యాతి ఫౌండేషన్ ఓల్డేజ్ హోమ్‌కు విరాళంగా అందించారు. ఇందులో 15 మంది ఉంటున్నారు.




అలాగే నారాయణసేవ కోసం పెద్దమందిరంలో ఒక బియ్యం బస్తాను అందజేశారు.

5) పేద విద్యార్థికి ఇంటర్ చదువుల కోసం విరాళం. డాక్టర్ అరికతోట కనకరాజు మరియు ఉమ IIT, నారాయణ, 80 అడుగుల రోడ్డు, శ్రీకాకుళంలో ఇంటర్ MPC చదువుతున్న పేద విద్యార్థి పాడి సాయి గౌతమ్‌కి స్కూల్ ఫీజు కోసం రా 5000/- విరాళంగా అందించారు. అతను Xthలో మెరిట్ స్టూడెంట్ టాపర్, శ్రీకాకుళం TPMCH స్కూల్‌లో 600కి 582



సాధించాడు. అతని తండ్రి P. జగన్నాధం పాత బస్టాండ్‌లో టిఫిన్ బడ్డీ నడుపుతున్నాడు. భవిష్యత్తులో తల్లిదండ్రులకు సహాయం చేయడం కోసం మెరిట్ విద్యార్థి మరింత ఉన్నత చదువులు చదివేందుకు సహాయం చేశారు.

6) 20 తారీకునాడు శ్రీ కనకరాజు అరికతోట అన్న క్యాంటీన్ల ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీకాకుళంలో అన్న క్యాంటీన్లో 20 మందికి అన్నదానము చేశారు,



## రెండు రాష్ట్రాల కు కలిపి రూ 50 లక్షల విరాళం ఇచ్చిన మోల్డ్ టెక్

కీ. శే. జన్నుమహంతి ప్రతాప్ బృందం చే స్థాపించబడిన, శ్రీ జన్నుమహంతి లక్ష్మణ్ బృందం ఆధ్వర్యము లో నడుస్తున్న మోల్డ్ టెక్ ప్యాకేజింగ్ లిమిటెడ్ చేరు 25 లక్షల రూలను వరద సహాయం కింద రిలీఫ్ ఫండ్ కి అందచేశారు.

ఆంధ్రప్రదేశ్ లో వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఆదివిష్ణు సందీప్ వరద బాధితుల సహాయార్థం రూ. 25 లక్షల చెక్కును మంత్రి లోకేష్ కు అందజేశారు. వరద బాధితుల కోసం పెద్దఎత్తున స్పందిస్తున్న పారిశ్రామికవేత్తలకు లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో దాతల అండ అభినందనీయమని అన్నారు.



తెలంగాణలో వచ్చిన వరదలకు, వరద బాధితుల సహాయం గా మోల్డ్ టెక్ ఇండస్ట్రీస్ ముఖ్యమంత్రి సహాయనిధికి 25 లక్షల రూపాయలు విరాళం అందించారు. మోల్ట్ టెక్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ జే. రాణా ప్రతాప్ ఇతర ప్రతినిధులు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ను సచివాలయం లో కలిసి చెక్ అందించారు. వరద బాధితుల కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు కు అండ గా ఉన్నందుకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి వారిని అభినందించారు.



# ఆలంబన క్షేత్రం

## న్యూసెంట్రల్ స్కూల్, శ్రీకాకుళం వారి విరాళం

శ్రీకాకుళం పట్టణానికి చెందిన న్యూసెంట్రల్ స్కూల్ కరెస్పాండెంట్ శ్రీ పోలుమహంతి శ్రీకాంత్ మరియు శ్రీ పోలుమహంతి జగన్మోహనరావు, సిబ్బంది, విద్యార్ధుల తోడ్పాటుతో విజయవాడ వరదబాధితుల సహాయార్ధం నిత్యావసరాల కిట్లు, కొత్త దుప్పట్లు, బట్టలు మరియు ఇతర సామగ్రిని బ్యాగులలో ప్యాక్ చేయించి, విరాళంగా పంపించారు.










## వరదబాధితులకు నిత్యావసరాల కిట్లు, వాటర్ బాటిల్స్ సరఫరా

5-9-2024 నాడు విజయవాడ వరదబాధితులకు నిత్యావసరాల కిట్లు, వాటర్ బాటిల్స్ తదితరాలు అందజేసే టీమ్ కి సారధ్యం వహించి విజయవాడ నగరంలోని వరద ప్రాంతాలలో నిత్యావసరాలు పంపిణీ చేపట్టిన మన శిష్టకరణం ఉద్యోగి శ్రీ బట్లంకి వాసు, డి.యస్.పి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, ఏలూరు. వీరికి అభినందనలు.

(ఫోటోలో కుడివేపు మోటారుసైకిలు పక్కన నిలుచున్న వ్యక్తి)





## శ్రీ లోకేష్ కు విరాళము చెక్ అందచేత

గౌ. మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ ని విశాఖపట్నంలోని పార్టీ కార్యాలయంలో నేరుగా శ్రీ మానాపురం సురేష్, శ్రీ బెహరా శ్రీనివాస పట్నాయక్, శ్రీ నిడగంటి సూర్య ప్రకాష్ మరియు ఫౌండేషన్ సభ్యులు 30 వేల రూపాయలు చెక్కును అందజేశారు.

ఇంతటి మహత్కార్యానికి చేయూతనందించిన మన కుటుంబ సభ్యులు 110 మందికి మరియు పరోక్షంగా సపోర్ట్ చేసిన వేలాదిమందికి, శిష్టకరణం యువత, ఫౌండేషన్, రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మానాపురం సురేష్ హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.




# Free Medicines

# by courier for 100 days

SOLEN
PHARMACEUTICALS
*Enriching lives......*

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- Medicines are WHO-GMP Certified.
- Take your Doctor’s approval.
- For Sistakaranam Families.
- Your details will be kept confidential.


**CONTACT: 8074800939**


## 'మనవాళ్ళకు మనసాయం' చే విజయవాడ వరద బాధితులకు సహాయం

విజయవాడను ముంచెత్తిన వరద బాధితులకు సహాయం నిమిత్తం 'మనవాళ్ళకు మనసాయం' నిధులనుంచి రూ. 10,000/-, అక్షరాలా పది వేల రూపాయలను అందజేయుటకు నిర్ణయించడం జరిగింది. కాగా శ్రీ పాలతేరు శ్రీధర్ (మధు) దీనికి అదనంగా తన వంతుగా రూ. 2000/-, అక్షరాలా రెండువేల రూపాయలను కలిపి పంపించమని కోరుతూ నగదును పంపించారు.

శ్రీ చిలకలపల్లి రమేష్ గారు శ్రీ బలివాడ శివకుమార్ గారి అకౌంటుకు నేరుగా రూ. 2000/-, అక్షరాలా రెండువేల రూపాయలను పంపించారు.

పార్వతీపురం శిష్టకరణ సంఘం నుండి విజయవాడలోని మన శిష్టకరణ కుటుంబాలకు సంబంధించిన వరద బాధితుల సహాయం నిమిత్తం మొత్తంగా రూ.14, 000/- అక్షరాలా పదునాలుగు వేల రూపాయలు అందజేయగలిగారు.


Transaction Successful
06:21 PM on 02 Sep 2024

Paid to
b siva kumar patnaik ₹12,000
+919290834533

Banking Name : Siva Kumar Patnaik Balivada

Transfer Details

Transaction ID
T2409021821015069999228

Debited from
XXXXXX0549 ₹12,000
UTR: 475923899679

Powered by
UPI YES BANK

## విజయవాడ సింగ్ నగర్ ప్రాంతంలో శ్రీ రాజా సహాయక చర్యలు

మన ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం ఛీఫ్ అడ్వైజర్ గా సేవలందిస్తున్న చిలకలపూడి వాస్తవ్యులు శ్రీ అక్కుమహంతి రాజా (నాగేశ్వరరావు) గారు విజయవాడ వరదనష్టం, తీసుకోవలసిన సహాయకచర్యల గురించి జరిగిన గౌరవ మంత్రివర్యుల కీలక సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వంద్వారా అందవలసిన సహాయాలను మన శిష్టకరణ వరదబాధితులకు అందించే దిశగా వీరు తగుచర్యలు తీసుకుని, వాటిలో భాగంగా విజయవాడ సింగ్ నగర్ ప్రాంతంలో శ్రీ రాజాగారు పర్యటించి బాధితులకు పాలపేకెట్లు, వాటర్ బాటిల్స్ మరియు ఆహారపొట్లాలు అందించడం జరిగింది. వీరికి అభినందనలు.



# ఆలంబన క్షేత్రం

## అవిలాల గ్రామం నందు స్వచ్ఛతహీ సేవ కార్యక్రమం

స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలలో భాగంగా అవిలాల డంపింగ్ యార్డ్ నందు జరిగిన తడి చెత్త పొడి చెత్త వేరుచేసి సేంద్రియ ఎరువుల తయారు చేసే విధంగా Swpc ని డిపిఓ సుశీల దేవి గారు తిరిగి పునః ప్రారంభించారు. గ్రామం నందు అన్ని గృహాల నుంచి సేకరించిన వ్యర్థమైన చెత్తనుండి ఎరువును తయారుచేసి అందించారు. ఈ సందర్భంగా నాయకులు, అధికారులు, అందరూ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అవిలాల శ్రీధర్ పాల్గొన్నారు ,



## హెల్పింగ్ హాండ్స్ 27 వ సేవా కార్యక్రమం ముగింపు

విజయనగరం జిల్లా, బద్రిప్రసాద్ కాలని, గరివిడి వాస్తవ్యులు శ్రీ బలివాడ రాజమోహన్ రావు గారు, వీరి వయస్సు 77, ఇతని భార్య పేరు శ్రీమతి బలివాడ సూర్య కుమారి.

శ్రీ బలివాడ రాజమోహన్ రావు గారు గత కొంత కాలం నుండి ఫైలేరియా, వినికిడి లోపం మరియు వృద్ధాప్యపు అనారోగ్యంతో బాధ పడుతున్నారు. వారి భార్య కూడా కిడ్నీ, లివర్ మరియు ఇతర సమస్యలతో అనారోగ్యం పాలైనారు.

దాతల ద్వారా సేకరించిన మొత్తం రూ. 77,000/-, తేది 28.09.2024న, శ్రీ కొట్టిస ఉమా మహేశ్వర రావు, శ్రీ రఘుపాత్రుని శ్రీనివాసరావు, శ్రీ బలివాడ ప్రసాద్, శ్రీ బలివాడ మురళీ మరియు శిష్ట హెల్పింగ్ హ్యాండ్స్ టీమ్ శ్రీ పక్కి ఉమా మహేశ్వర రావు, శ్రీ బెహరా మోహన్ రాజు (శ్రీకాకుళం), శ్రీమతి బలివాడ లక్ష్మీ (చీపురు పల్లి), శ్రీ బాసురి శ్రీనివాసరావు సమక్షంలో శ్రీ బలివాడ రాజ మోహన్ రావు కి, శిష్ట హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చెక్ నంబర్ 013611/27.09.2024 అందించడం అయ్యింది. ఇక్కడితో ఈ 27 వ సేవా కార్యక్రమం ముగించడం అయ్యింది అని హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకుడు శ్రీ పక్కి ఉమామహేశ్వర్ రావు తెలిపారు.

మెడికల్ ఎమర్జెన్సీ ఈవెంట్ల అప్ డేట్

మెడికల్ ఎమర్జెన్సీ ఈవెంట్ 2 మరియు 3 కి సంబంధించి ప్రతి నెల మెడికల్ ఖర్చులకు, మెడ్ ఈవెంట్ 2 – బెనిఫిషియరీ శ్రీమతి బలివాడ పవిత్ర కు 4 వ విడత అక్టోబర్ నెలకు 5 వేలు మెడికల్ ఖర్చులకు గాను తేది 28.09.2024 న,

మెడ్ ఈవెంట్ 3 – బెనిఫిషియరీ శ్రీ వెంకుమహంతి సురేంద్ర కు 4 వ విడత అక్టోబర్ నెలకు 5 వేలు మెడికల్ ఖర్చులకు గాను తేది 28.09.2024 న చెక్ అందించారు.




## ప్రపంచ హృదయ(గుండె) దినోత్సవం నాడు 60 వ రక్తదానం

ప్రపంచ హృదయ (గుండె) దినోత్సవం సందర్భంగా, మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ మరియు మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ సంయుక్తంగా, విజయనగరం పట్టణంలో, అయ్యన్నపేట జంక్షన్ లో ఉన్న మదర్ తెరిసా కిడ్స్ స్కూల్లో సేవా సంఘం అధ్యక్షులు త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛంద రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ రక్తదాన శిబిరంలో కిడ్స్ స్కూల్ తల్లిదండ్రులు, మరియు సామాజిక స్పృహ ఉన్న శ్రేయోభిలాషులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ శిబిరంలో సేవా సంఘం అధ్యక్షులు త్యాడ ప్రసాద్ పట్నాయక్ 60వ సారి రక్తదానం



చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీకాకుళం గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అయిన డా. కె. రవికుమార్ గారు మాట్లాడుతూ, మన శరీరంలో ముఖ్యమైన పార్ట్ అయిన "గుండెను" కాపాడుకోవడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, దానికి తగిన శారీరక వ్యాయామం ఉంటూ మానసిక ఒత్తిడి లేకుండా జీవించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా, ఎన్నో సేవా కార్యక్రమాలు & రక్తదాన శిబిరాలు పెడుతూ, తను 39 సార్లు రక్తదానం చేసిన "సహాయ స్ఫూర్తి ఫౌండేషన్" అధ్యక్షులు శరేయవలస సాయికుమార్ కి & డా. కె.రవి కుమార్ గార్లకి మదర్ తెరిసా సేవా సంఘం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా సంఘం గౌరవ అధ్యక్షులు త్యాడ వేణుగోపాలం, ఎన్విఎన్ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ నాగేశ్వర్రావు, మరియు సంఘ సభ్యులు శ్రావణి, కీర్తన, తనీష్, శివదీప్ తదితరులు పాల్గొన్నారు.



# సౌభ్రాతృత్వ పుట – తెలంగాణ

## శిష్టకరణ మహిళలకు దక్కిన గొప్ప గౌరవం!



తెలంగాణ కరణం నియోగ బ్రాహ్మణ సంఘం మహిళ విభాగం ప్రమాణ స్వీకారం లో శిష్టకరణ మహిళలకు దక్కిన గొప్ప గౌరవం!

వందల మంది తెలంగాణ మహిళలలో కూడా ముందు వరుసలో కుర్చీలు వేసి ఆ వరుసంతా మన ఉత్తరాంధ్ర కరణం మహిళలలు టి. విజయ లక్ష్మి, సదాశివుని శిరీష, రావివల్లి సంధ్యా రాణి, జే. రాణి, కొండవలస శ్రావణి లను కూర్చున్న బెట్టి పెద్దపీట వేశారు తెలంగాణ కరణాలు.

## తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి మీటింగ్

హైదరాబాద్, రవీంద్రభారతి లో జరిగిన తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి సబ్బండ వర్గాల సంబరంలో తెలంగాణ స్టేట్ శిష్టకరణ సంఘం వారు పాల్గొన్నారు. సంఘం తరపున శ్రీ త్రినాథ స్వామి, శ్రీ ప్రేమ్ చంద్, శ్రీ ఆనందరావు హాజరు అయ్యారు.




## తెలంగాణా రాష్ట్ర శిష్టకరణం సంఘం వివాహపరిచయ వేదిక

తెలంగాణా రాష్ట్ర శిష్టకరణం సంఘం వారు వివాహ పరిచయ వేదిక కార్తీక మాసంలో హైదరాబాదులో నిర్వహిస్తున్నారు. ఆ వేదికలో వధూవరుల వివరాలను రిలీజ్ చేస్తారు. కావున పెళ్ళీడుకొచ్చిన అబ్బాయి, అమ్మాయి వివరాలను వారి తల్లిదండ్రులు ఈ క్రింది ఫార్మాట్ లో 10-10-2024 లోగా పంపించవలసినదిగా కోరుచున్నారు. దీనికి ఎటువంటి ఫీజు చెల్లించనక్కరలేదు.

1998 నుండి ప్రతి సంవత్సరం ఒక జాబితాను సిద్ధం చేసినట్లే, తెలంగాణ స్టేట్ శిష్టకరణం అసోసియేషన్, హైదరాబాద్ వారి 31వ వధూవరులు & వధువుల జాబితాను (వివాహ పరిచయ వేదిక బుక్‌లెట్) జరగబోయే కార్తీక వనభోజన కార్యక్రమంలో విడుదల చేయడం జరుగుతుంది. తేదీ, సమయం త్వరలో తెలియ జేయబడుతుంది. కావున, భావి వధూవరుల తల్లిదండ్రులందరూ 10.10.2024 నాటికి వాట్సాప్ నంబర్: 7995161283 లేదా tsskahyd@gmail.com కు ఇమెయిల్ చేయండి:

పేరు మిస్టర్ / మిస్:
ఇంటిపేరు:
అర్హతలు:
ఉద్యోగం/వృత్తి:
ఉద్యోగం/వృత్తి ప్రదేశం:
జీతం ప్యాకేజీ:
పుట్టిన తేదీ & పుట్టిన సమయం:
పుట్టిన ప్రదేశం:
గోత్రం:
నక్షత్రం, పాదం & రాశి:
ఎత్తు & రంగు:
తండ్రి/గార్డియన్ పేరు:
తండ్రి/గార్డియన్ ఉద్యోగం/వృత్తి:
ఉద్యోగ స్థలం:
తండ్రి/సంరక్షకుల సంప్రదింపు సంఖ్య:

## డా . భీమారావు తో గెట్-టుగెదర్



22/09/2024 నాడు భువనేశ్వర్ శిష్టకరణ అసోసియేషన్ అధ్యక్షులు ప్రో. డా. రఘుపాత్రుని భీమారావు దంపతుల ఆహ్వానం మేరకు శిష్టకరణం లేఖ, ఐక్యవేదిక, ఏ.ఐ.ఎస్.కే.ఏ సభ్యులు, ఇనార్బిట్ మాల్ చట్నీస్, హైదరాబాద్ లో గెట్-టుగెదర్ జరిగింది.

ఈ సందర్భం గా డా. భీమారావు గారు భువనేశ్వర్ నుంచి తెచ్చిన సంఘ జ్ఞాపికలను ప్రతి ఒక్కరికీ బహుకరించి సమాజ సేవ కు, కృషి కి ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు.

లేఖ, ఐక్యవేదిక సభ్యులు, ఏ.ఐ.ఎస్.కే.ఏ సభ్యులు, డా. భీమారావు దంపతులను శాలువా తో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా డా. భీమా రావు గారు, ఏ.ఐ.ఎస్.కే.ఏ అధ్యక్షులు శ్రీ డబ్బీరు కృష్ణారావు శిష్టకరణం నేతృత్వంలో ప్రయాణాన్ని గమనిస్తూ, ఆర్థిక విరాళం ఏ.ఐ.ఎస్.కే.ఏ కు చెక్కు రూపం లో వైస్ ప్రెసిడెంట్ శ్రీ డి.వి. రమణమూర్తి గారికి కి అందజేస్తూ తదుపరి కార్యక్రమాలకు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది.

డా. భీమారావు గారు చూపిన ఆత్మీయతకు, మార్గదర్శనం కు, సూచనలు కు శిష్టకరణం లేఖ కృతజ్ఞతలు తెలుపుతుంది.

## ముఖ్య విన్నపం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డిజిటల్ కార్డు కోసం ఇంటింటి సర్వే నిర్వహించుచున్నది.

అందులో భాగంగానే మన శిష్టకరణ సంఘం సభ్యులు అందరూ తెలంగాణ లో గల 119 నియోజకవర్గాల్లోని గ్రామ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న మన శిష్ట కరణము సభ్యులందరూ ఈ డిజిటల్ కార్డు సర్వేకు వచ్చిన అధికారులకు మన కులం శిష్ట కరణం బి.సి-డి గా నమోదు చేసుకోవాలని, దానివలన మన, మనపిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం బి.సి-డి కు ఇచ్చిన అవకాశాలను నేరుగా ఉపయోగించుకొనవచ్చునని AISKA మరియు SWA అధ్యక్షులు డి.వి.కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ అవకాశం మన తెలంగాణా లో ఉన్నా ప్రతీ శిష్ట కరణం బంధువులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కార్యవర్గం పాల్గొన్నారు.

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## విశాఖ శిష్టకరణ సేవా సంఘ కార్తీక వనభోజనాలకి పచ్చజెండా ఊపిన కార్యవర్గం



కార్తీక వనభోజనాలకి పచ్చజెండా ఊపిన కార్యవర్గం... 2024 వ సంవత్సరం కార్తీక వనభోజనాలకి విశాఖ శిష్టకరణసేవా సంఘం కంచరపాలెం ఏకగ్రీవ తీర్మానం.

తేది 22.09. సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక డెమో స్కూల్ మురళినగర్ లో సమావేశమైన సంఘం కార్యవర్గం, ప్రతి ఏడాది నిర్వహించినట్టే ఈ ఏడాది కూడా కార్తీక మాసం మొదటి ఆదివారం అనగా 3వ తేది నవంబర్ లో కార్తీక సమారాధన (పిక్నిక్) నిర్వహించ డానికి కార్యవర్గ సభ్యుల ఆమోదంతో ఏకగ్రీవ తీర్మానం చేశారు. వనభోజనాలు లోనే మెగా వివాహ పరిచయ వేదిక ఉంటుంది. అన్నివివరాలుతో సభ్యులకి పొలిటీ బ్యూరో విధులు కేటాయించి, త్వరలో ప్రకటనతో పూర్తి నిడివిగల సమాచారం అందిస్థామని కార్యవర్గం తెలియజేస్తుంది.

సంఘంపై మక్కువతో సభ్యులతో కలిసి పని చేయుటకు ముందుకు వచ్చిన సదాశివుని ఈశ్వరరావు కార్యవర్గం హర్ష ధ్వానాలమధ్య శుభాకాంక్షలు తెలుపుతూ సంఘంలోకి ఆహ్వానం అందించారు.

అలాగే ప్రత్యేక ఆహ్వానితులుగా, మీడియా ప్రతినిధి ఊరిటీ జైరాంగారు కూడ మీడియా విభాగంలో పని చేయూటకు ముందుకు వస్తున్నారు. వీరికి కూడా అభినందనలు.

ఈ కార్యక్రమంలో శ్రీమతి కూరాడ పావని, శ్రీ పి.ఎన్ మూర్తి పట్నాయక్, శ్రీ జీ.వి శ్రీనివాసరావు, శ్రీ బలివాడ హరిబాబు, శ్రీ సి.హెచ్ గిరీష్గారు, శ్రీ పి శివాజీ పట్నాయక్, యూ.జే.ఆర్ పట్నాయక్ గారు, శ్రీ ఎస్ మోహన్ రావుగారు, శ్రీ వి.టి.బి పట్నాయక్, శ్రీ కోడూరి రామకృష్ణారావు, శ్రీమతి ఒప్పంగి రమా, శ్రీమతి శర్వాణి, శ్రీమతి సంధ్యారాణి, శ్రీ సదాశివుని ఈశ్వరరావు తదితర సభ్యులు పాల్గొన్నారు.

- బలివాడ హరిబాబు, ప్రధాన కార్యదర్శి


విశాఖ శిష్టకరణ సేవా సంఘం, కంచరపాలెం

## సీతమ్మదార శిష్టకరణ సంఘం వివాహ పరిచయ వేదిక పుస్తకావిష్కరణ

ఆగస్టు 25వ తేదిన, విశాఖపట్నం సవేరా ఫంక్షన్ హల్ లో నిర్వహించిన వివాహపరిచయ వేదికలో నమోదు చేసుకున్న భావి వధూవరుల వివరాలు, ఈ మెయిల్, వాట్సాప్ల ద్వారా సేకరించి, పెళ్ళికావలసిన అమ్మాయి/అబ్బాయిల వివరాలతో సంఘం ముద్రించిన పుస్తకం 21.09.2024న సాయంత్రం నాలుగు గంటలకు, పబ్లిక్ లైబ్రరీ (పౌరగ్రంధాలయం) లో సంఘం ముఖ్య నాయకులు, GST అధికారి అల్లిన రమేష్ కుమార్ గారు ముఖ్యఅతిధిగా హాజరైన ఈ కార్యక్రమానికి, సంఘం అధ్యక్షులు గొడబ ప్రభాకర్ దాస్ గారు అధ్యక్షతన, విశాఖపట్నం జిల్లా ప్రధాన కార్యదర్శి బలివాడ హరిబాబు, ముఖ్యనాయకులు సదాశివుని లక్ష్మణరావు మరియు సీతమ్మధార శిష్టకరణ సంఘం కార్యవర్గం, బంధువుల సమక్షంలో ఆవిష్కరించారు. వివరాలు నమోదు చేసిన తల్లిదండ్రులకు ఈ సమాచారం వ్యక్తిగతంగా అందించి, వచ్చిన ప్రతీ ఒక్కరికి ఈ పుస్తకాన్ని ఉచితంగా ఇచ్చారు. సమయం పూర్తిఅయినా, కార్యవర్గం అక్కడే వుండి ఆలస్యంగా వచ్చే తల్లిదండ్రులకు ఇబ్బంది లేకుండా ఐదు గంటలవరకు ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగించారు.



ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అల్లిన రమేష్ కుమార్ గారు మాట్లాడుతూ ఇటువంటి వేదికలద్వారా ప్రత్యక్షంగా యువతి యువకులను పరిచయం చేయటం, తక్కువ ఖర్చుతో ఎక్కువ పెళ్లిసంబంధాలు కుదుర్చు కోవడం ప్రయోజనకరమైన కార్యక్రమం. ఇవి ఉచితసేవా కార్యక్రమాల్లోకి వస్తాయి. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంఘాలకి ప్రత్యేక అభినందనలు అంటూ, తన వ్యక్తిగత అభిప్రాయాన్ని తెలియజేశారు. విశాఖపట్నం జిల్లా ప్రధానకార్యదర్శి, ఏ.ఐ.ఎస్.కే.ఏ మ్యారేజ్ ఇన్ఫర్మేషన్, బ్యూరో కన్వీనర్ శ్రీ బలివాడ హరిబాబు మాట్లాడుతూ, .ఉచిత పరిచయ వేదికలు ఏర్పాటు చేయడం అంటే అంత సులువైన పనికాదు మానసిక వత్తిడి, తీవ్రత చాలా అధికంగా ఉంటుంది, కనుక బంధువులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. సదాశివుని లక్ష్మణరావుగారు పలు సూచనలు సలహాలు తెలియజేశారు. సంఘ కార్యవర్గం చక్కని ఈవెంట్ కి తోడ్పాటును అందించి మంచి సలహాలు సూచనలు చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీ ప్రభాకర్ దాస్ , సర్వ శ్రీ అల్లిన రమేష్ కుమార్, ఎస్ డి వి ప్రసాద్, బలివాడ హరిబాబు, సదాశివునిలక్ష్మణరావు, తుంబలి ప్రసాదరావు, రామ్ శంకర్, సిహెచ్ రమేష్, సాలూరు మోహన్ రావు, గాంధీ కృష్ణ, సదాశివుని శ్రీను , రవి , సత్య ప్రసాద్ , సుందరేశ్వర రావు, శ్రీమతి జానకి దేవి తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




వివిధ కారణాలతో రాలేకపోయిన పేరెంట్స్ మరియు పుస్తకం కావాల్సిన ఇతర బంధువులు సీతమ్మధార శిష్టకరణ సంఘం ట్రెజరర్ శ్రీ సదాశివుని శ్రీనివాస్ గారిని 94404 32817 నెంబరులో సంప్రదించి పొంద వచ్చు.

డౌన్లోడ్ చేయడానికి క్రింద క్లిక్ చేయండ:

Brides List     Grooms List

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## విద్యార్థుల కు ప్రతిభా పురస్కారాలు

మదర్ తెరిసా సేవా సంఘం అండ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ 7వ వార్షికోత్సవం సందర్భంగా విజయనగరం పట్టణంలో, అయ్యన్నపేట జంక్షన్ లో ఉన్న మదర్ తెరిసా కిడ్స్ స్కూల్లో, విజయనగరం పట్టణంలో ఉన్న గవర్నమెంట్ & ప్రైవేట్ స్కూలు లో 2023-24 సంవత్సరానికి 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 15 మంది విద్యార్థిని, విద్యార్థులకు రు. 501/- నగదు పారితోషకం తో పాటు, బొకే, సాలువ, మెమెంటో, భగవద్గీత, ప్రముఖుల పుస్తకాలు తో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం మదర్ తెరిసా సేవా సంఘ అధ్యక్షులు త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం లో సి.బి.ఐ ఎస్పీగా పనిచేస్తున్న రంభ మురళి, వన్ టౌన్ సి.ఐ ఎస్. శ్రీనివాసరావు హాజరై, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

ఈ సందర్భంగా మదర్ తెరిసా సేవా సంఘం ఎస్పీ & సీఐ లకి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విద్యావేత్త & రిటైర్డ్ లెక్చరర్ డాక్టర్ ఏ.ఎస్ ప్రకాశ రావు గారు మాట్లాడుతూ, విద్యార్థులు యొక్క భవిష్యత్తు గురించి అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు, సంఘం గౌరవ అధ్యక్షులు త్యాడ వేణుగోపాలం గారు మరియు సంఘ సభ్యులు శ్రీనివాస్, శ్రావణి, తనీష్, కీర్తన, సుజాత, శివదీప్ మరియు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శిష్టకరణం సాధికారిక సమితిని అభినందించిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ఇటీవల విజయవాడ వరద బాధితులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర శిష్టకరణం సాధికార సమితి ఆధ్వర్యంలో సీ.ఎం.ఆర్.ఎఫ్ కి భందు మిత్రులు మాత్రమే కాక, మా పిలుపు మేరకు శ్రేయోభిలాషులు పంపిన విరాళాల వివరాలతో పాటు బందువులకు నిత్యవసర పచారీ సరుకులు అందించిన ప్రాంతాల ప్రజల స్థితి గతులు ఇతర వివరాలు తెలపడం జరిగింది. మంత్రి వర్యులు గౌ. శ్రీ కొల్లు రవీంద్ర గారు మన సేవలను పరిచయం చేస్తూ, రాష్ట వ్యాప్తంగా శిష్టకరణ సామాజిక వర్గాన్ని జాగృతం చేసి, ఎన్నికల విధులలో నూటికి నూరు శాతం చాలా కష్టపడి పని చేశారనీ తెలపగానే, మీ లాంటి వారి కష్టమే మొన్నటి ఫలితాల విజయం అని చంద్రన్న కితాబు ఇచ్చారు. చాల మంచిగా ఆలోచన చేసారు, మంచి కార్యక్రమాలు చేసారు అని సాధికార సమితి కార్యవర్గాన్ని అభినందిస్తూ, పార్టీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రతి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి, పార్టీ మీకు అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దాయన నేను చెప్పిన ప్రతి మాటను చాలా శ్రద్ధగా విని, మన కార్యవర్గాన్ని అభినందించిన తీరు నాకు చాలా సంతోషాన్ని కలిగించింది. నేటి యువతకు మీ లాంటి నాయకుల అడుగుజాడల్లో మేము ఎల్లప్పుడూ మీ వెంటే అని ప్రతీన భూని...



జై తెలుగుదేశం...

జై శిష్టకరణం...

జై జై శిష్టకరణం...

ఇట్లు

అక్కుమహంతి రాజా

కన్వీనర్, శిష్టకరణం సాధికార సమితి, అమరావతి

## శ్రీ శ్రీ శ్రీ గోగులమ్మ తల్లి దేవాలయం 10 వ వార్షికోత్సవ వేడుకల ఆహ్వానం

శిష్టకరణ కుల దేవత, బందరు మండలం తుమ్మలపాలెం గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ గోగులమ్మ తల్లి దేవాలయం నిర్మించి, ది: 01/09/24 కి నేటికీ దశాబ్ది కాలం అనగా 10 సం..రాలు నిండి, 10 వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా, అమ్మవారికి, వచ్చే శ్రావణ మాసం నాల్గవ ఆదివారం రోజున జాతర



మహోత్సవం, గ్రామ క్షేమం కోరుతూ, కుల ప్రజలకు, గ్రామప్రజలకు, బంధుమిత్రుల సమక్షంలో భారీ అన్న సమారాధనకి మన పెడన పట్టణ మరియు పరిసర గ్రామ ప్రాంతాలకి విశేషంగా ఆహ్వానం పలికినారు.

కావున సంఘ సభ్యులు మరియు కుల బంధువులు తప్పని సరిగా ఈ ఆదివారం ఉదయం 8 గం...ల నుండి సాయంత్రం వరకు జరుగు కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారికి నైవేద్యం మరియు మొక్కు బడులు తీర్చుకొని, మీ వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందచేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మనవి చేస్తున్నాము.

గమనిక – విరాళాలు మరియు ఇతర అభివృద్ధి జాతర కార్యక్రమ వివరాలు కొరకు సంప్రదించండి: వీణం నాగేశ్వర రావు (స్టూడియో) +919849332755.

ఇట్లు

శ్రీనివాస్ వీణం

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంఘం ఈసి మీటింగ్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంఘం, విశాఖపట్నం, ప్రేమ సమాజంలో 8-9-2024 ఆదివారం ఉదయం 10 గంటలకు, రాష్ట్ర సంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బెలగాం జయ బాబు అడ్మిన్ సెక్రటరీ శ్రీ సదాశివుని కృష్ణ సమక్షంలో నిర్వహించారు. ముఖ్య నాయకులు హాజరయ్యారు. వక్తలు మాట్లాడుతూ సభలో పలువురు రాష్ట్ర సంఘం బలోపేతం గురించి పలు సూచనలు, సలహాలు ముక్తకంఠంతో మాట్లాడారు. కొత్త కార్యవర్గం ఎన్నిక లేక ఇదే కార్యవర్గాన్ని చిన్నచిన్న మార్పులు తో తిరిగి రెన్యువల్ చేయడమా? వంటి అంశాలు ముఖ్య అజెండాగా సాగిన ఈ సమావేశం చివరికి రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జైబాబు గారు సూచనలు మేరకు మండల స్థాయి, బ్రాంచ్ స్థాయి, జిల్లాస్థాయి (కొత్తజిల్లాలు కూడా ఏర్పడిన సంఘాలు), యూనిట్ స్థాయి సంఘాలు బలోపేతం జరిగి, ఆయా సంఘాలు కూడా రాష్ట్ర సంఘంలో భాగస్వామ్యం చేసి, రాష్ట్ర శిష్టకరణ సంఘం పటిష్టత కొరకు హాజరైన సభ్యులు ఆమోదంతో తీర్మానించడమైంది. ఇది అతిత్వరగా జరిగి, రాష్ట్ర సంఘం బలోపేతం గూర్చి నిర్ణయాలు తీసుకుందాం అని ప్రధాన కార్యదర్శి ఇచ్చిన విలువైన సూచనలకు హాజరైన సభ్యులు ఆమోదం తెలిపిరి.

ఈ కార్యక్రమానికి శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వర రావు, శ్రీ బెలగాం జైబాబు, శ్రీ సదాశివుని కృష్ణ, సీనియర్ నాయకులు సింహగిరి పట్నాయక్, పి.వి.టి రమణారావు, బి.ఆర్.ఏం పాత్రో, ఎన్.ఎస్.వి ప్రసాద రావు, కూరాడ పావని, ఆర్.వి.ఎన్. శర్మగారు, ఝాన్సీ గారు, శ్రీ సదాశివుని లక్ష్మణరావు గారు, శ్రీ సన్ మూర్తి గారు, డా బగ్గాం శ్రీనివాస్ రావుగారు, కళ్ళేపల్లి వెంకటేశ్వరరావు గారు, శ్రీ డబ్బీరు సత్య ప్రసాద్ గారు, బగ్గాం సుధాకర్ గారు, విశాఖపట్నం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి గార్లు, గొడబ ప్రభాకర్ దాస్ గారు, బలివాడ హరిబాబు గారు, మంత్రి ఉమా మహేశ్వరరావుగారు, తుంబలి ప్రసాదరావు గారు, సాలూరి మోహన్ రావు గారు, వెంకుమహంతి మనమన్మధరావు గారు, బాలా పట్నాయక్ గారు, బాసూరి శ్రీనివాస రావు గారు, అనంతకుమార్ గారు, ఊటపల్లి గోవింద్ గారు, కుప్పిలి శ్రీనివాస్ గారు, రవిగారు, రామారావుగారు, గౌరీ శంకర్ గారు, శ్రీమతి రాధాగారు, ఇంకా పలువురు శిష్టకరణాలు హాజరయ్యారు.



ఈ కార్యక్రమం అనంతరం, జాతీయ బీసీ సంఘం శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన పోలుమహంతి ఉమామహేశ్వరరావును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంఘం, శ్రీకాకుళం జిల్లా శిష్టకరణ సంఘం, విశాఖపట్నం జిల్లా శిష్టకరణ సంఘం దుశ్శాలువులతో ఘనంగా సత్కరించరి. వారికి పలువురు అభినందనలు తెలియజేశారు.

# సౌభ్రాతృత్వ పుట – ఛత్తీస్గఢ్

## చత్తీస్ గఢ్ శిష్టకరణ అసోసియేషన్ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

చత్తీస్ గఢ్ శిష్టకరణ అసోసియేషన్ (సి.జి.ఎస్.కె.ఎ) ఆధ్వర్యంలో పలువురు శిష్టకరణ ఉపాధ్యాయులను సన్మానించి ఉపాధ్యాయ దినోత్సవాన్ని 21 సెప్టెంబర్ 2024న నిర్వహించారు.




మొదట్లో బోధనలో తన జీవితాన్ని అంకితం చేసిన శ్రీమతి కమలా పట్నాయక్, తరువాత రాయిపూర్ లోని 'మహావీర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్' ప్రధానోపాధ్యాయునిగా పదవీ విరమణ చేశారు.

తొలినాళ్లలో ఉపాధ్యాయురాలిగా సమాజానికి సేవలందించిన శ్రీమతి ఎన్.శ్యామలా పట్నాయక్ ఆ తర్వాత సొంతంగా 'రైజింగ్ స్టార్ ప్రీ స్కూల్' అనే పాఠశాలను ప్రారంభించారు.



రమేష్ పట్నాయక్ ను విద్యా◌భివృద్ధిలో 'అంతర్జాతీయ శిక్షకుడు'గా సత్కరించారు.

విద్యార్థుల జీవితంలో ప్రశంసనీయమైన కృషి చేసినందుకు శ్రీమతి రాజకుమారి పాత్రోకు సి.జి.ఎస్.కె.ఎ ప్రత్యేక ఉపాధ్యాయ పురస్కారాన్ని ప్రదానం చేసింది.

విద్యార్థుల్లో సౌందర్య నైపుణ్యాలను పెంపొందించడంలో విశేష కృషి చేసిన పి.కృష్ణారావును సన్మానించారు.

శ్రీమతి ఎన్.దుర్గ తన విలువైన పాఠాలతో పిల్లలను విద్యావంతులను చేయడంలో కృషి చేశారు.

శ్రీమతి ప్రమీల విశ్రాంత ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు, పిల్లలకు బోధించడంలో ఆమె చూపిన అంకితభావానికి అవార్డు లభించింది.

శ్రీమతి హేమలతా రావు కూడా యువ మనస్సులను తీర్చిదిద్దడంలో చేసిన కృషికి గాను ఆమెకు పురస్కారం లభించింది.

ఈ సందర్భంగా ఒక పండితుడు అందరి శ్రేయస్సు కోసం పూజ కార్యక్రమం తో ఒక ఆధ్యాత్మిక మలుపు తిరిగింది. ఆయన ప్రవచనాలు, ప్రార్థనలు ప్రతి హృదయంలో ధార్మిక ఉత్సాహాన్ని నింపింది. ఉపాధ్యాయుల నృత్యం, అంతాక్షరి ఈ రంగురంగుల కార్యక్రమానికి మరింత రుచులు జోడించాయి.

అంతేకాకుండా లీలా ఫౌండేషన్ దివంగత బి.లీలా పట్నాయక్ జ్ఞాపకార్థం వివిధ పాఠశాలలకు చెందిన ఐదుగురు ప్రముఖ ఉపాధ్యాయులకు విద్యాశ్రీ సమ్మాన్ ను ప్రదానం చేసింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ జె.ప్రకాశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంధ్యా రాజ్, శ్రీమతి రాజేశ్వరి పాత్రో, శ్రీమతి చందన ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. డాక్టర్ యు.రవి పట్నాయక్ అతిథులకు స్వాగతం పలకగా, శ్రీ సుభాష్ పాత్రో ధన్యవాదాలు తెలిపారు.











# సౌభ్రాతృత్వ పుట – ఛత్తీస్గఢ్

## చత్తీస్ గఢ్ తెలుగు సంఘం అధ్యక్షుడిగా శిష్టకరణం ఎన్నిక



చత్తీస్ గఢ్ లోని తెలుగు కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు 21.09.2024న ఆనంద్ సాగర్ లో సమావేశం ఏర్పాటు చేశారు. శ్రీ గౌరీశంకర్ ను అధ్యక్షులుగా సంఘం వారు ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఐక్యవేదిక సభ్యులు శ్రీ మహేశ్వర్ నాగుమంత్రి పాల్గొన్నారు.

## కుమారి తోయజాక్షి కంపనీ సెక్రటరీ కోర్సు పూర్తి



కుమారి తోయజాక్షి, చత్తీస్గఢ్లోని రాయ్పూర్కు చెందిన శ్రీ గొడబ దుర్గా ప్రసాద్ పట్నాయక్ మరియు శ్రీమతి సుజాత కుమార్తె, కంపెనీ సెక్రటరీ కోర్సును విజయవంతంగా పూర్తి చేసింది.

## ఐదుగురు శిష్టకరణాలకు అక్కినేని అవార్డులు

పద్మశ్రీ, పద్మవిభూషణ్, దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత మరియు తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభిమాన నటుడు డా. అక్కినేని నాగేశ్వర్ రావు 100వ జన్మదిన వేడుకలు ఆంధ్రా






అసోసియేషన్ రాయ్పూర్లో ఘనంగా జరిగాయి. ఈ శతజయంతి నాడు మా శిష్టకర్ణం సంఘం సభ్యులలో 5 మందిని అక్కినేని అవార్డుతో సత్కరించారు, వీరిలో శ్రీమతి సంధ్యరాజ్, శ్రీమతి ఎన్.శ్యామల, ఎన్.ఎన్.రావు (బాబ్జీ), బేబీ తన్విశ్రీ, శ్రీ డి. ప్రభాకర్ ఉన్నారు.

## శ్రీ బి రమేష్ పట్నాయక్ చే టీచర్స్ ఓరియంటేషన్ వర్క్షాప్

2 రోజుల టీచర్స్ ఓరియంటేషన్ కమ్ కెపాసిటీ బిల్డింగ్ వర్క్షాప్ని 16 & 18 సెప్టెంబరు 2024న రాయ్పూర్లోని అరుణోదయ ది స్కూల్ ఆఫ్ అచీవర్స్లో శ్రీ బి రమేష్ పట్నాయక్ నిర్వహించారు. శ్రీమతి సరస్వతి వారేత్వార్ – MD, శ్రీ నృపేష్ వారేత్వార్ – డైరెక్టర్, మరియు శ్రీమతి శివాని వారేత్వార్ - స్కూల్ ప్రిన్సిపాల్, వారి సమన్వయం తో ఉపాధ్యాయుల వృత్తిపరమైన సామర్థ్యాలను పెంపొందించడానికి నిశ్చితమైన, సార్థకమైన వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది.




# సౌభ్రాతృత్వ పుట – మహారాష్ట్ర

## నాగ్పూర్ శిష్టకరణ సంఘం కార్యనిర్వాహక వర్గం సమావేశం

శిష్టకరణం అసోసియేషన్ నాగ్పూర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుల సమావేశం 01.10.2024న డబ్బిరు కృష్ణ కుమార్ నివాసంలో జరిగింది. సభ్యులు శ్రీ డి.కృష్ణ కుమార్ (అధ్యక్షుడు), శ్రీ రమేష్ పట్నాయక్ (కార్యదర్శి), శ్రీ పి.శ్రీనివాస్ పట్నాయక్ (కోశాధికారి), శ్రీ అశోక్ పట్నాయక్, శ్రీ ఎన్.ప్రసాద్, శ్రీ రామకృష్ణ పట్నాయక్, శ్రీ ధర్మారావు పట్నాయక్ (కార్యనిర్వాహక సభ్యులు) హాజరైనారు.



2024 అక్టోబరు 18న వ్యవస్థాపక దినోత్సవం జరుపుకోవడం, శిష్టకరణం సంఘం నాగ్పూర్లోని కొంతమంది సభ్యుల సన్మానం గురించి వారు చర్చించారు. వారు వార్షిక సభ్యత్వ రుసుములను సేకరించడం గురించి కూడా చర్చించారు మరియు యువతను మరియు తదుపరి తరాన్ని ప్రధాన స్రవంతిలోకి ఎలా తీసుకురావాలో ప్లాన్ చేయడానికి అధికారికంగా చర్చించారు.



# సౌభ్రాతృత్వ పుట – కలం స్నేహితులు

## చిత్ర కవితలు -సెప్టెంబర్ -24

గ్రూప్ నియమానుసారం ప్రతి బుధ వారం చిత్ర కవితలు జరుగుతాయి. సభ్యులు ఒక చిత్రాన్ని చూసి, ఆలోచనాత్మకంగా వ్యక్తీకరించిన కవితలను 10 పంక్తులకు మించకుండా రాయాలి. 2024 August నెలలో చిత్ర కవితలు కార్యక్రమానికి ఇచ్చిన చిత్రాలు ఇక్కడ ఉన్నాయి.

*- గౌరిప్రసాద్ కరకవలస, చిత్రకవిత నిర్వాహకుడు*
*అడ్మిన్స్ బృంద, కలం స్నేహితులు కళావేదిక Kalavedika*







## సాహితీ సేవ లో శిష్టకరణాలు




1) తెలుగు వెలుగు సాహిత్య వేదిక వారిచే రెండు రోజులు అంతర్జాలంలో "తరగతి గది శిల్పి నమస్కృతులు తెల్పి" అనే అంశంపై జరిగిన కవి సమ్మేళనంలో ఉన్న 30 విజేతల లో శిష్టకరణ విజేతలు శ్రీ పట్నయుకుని రామకృష్ణారావు (రామ తాత), శ్రీ డబ్బీరు శ్రీకాంతు, శ్రీ ఉద్దండరావు రమణబాబు, శ్రీ ఉరిటి లక్ష్మణరావు.

2) ప్రజాకవి గురజాడ అప్పారావు జయంతి (21.09.2024) సందర్భంగా చిత్రలేఖనం – కుదమ తిరుమలరావు, ఎస్.ఎస్. మాస్టారు, కడుము పాతపొన్నుటూరు, కొత్తూరు మండలం, శ్రీకాకుళం జిల్లా.



3) గురజాడ వెంకట అప్పారావు జయంతిని పురస్కరించుకుని, శ్రీకాకుళంకు చెందిన సాహితీ చైతన్య కిరణాలు ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి అంతర్జాల కవి సమ్మేళనంలో "వాడుక భాషకు తొలి జాడ గురజాడ" శీర్షికన తమ కవితలను వినిపించిన శ్రీ తిరుమలరావును, శ్రీ పట్నాయకుని రామకృష్ణారావు (రామతాత) ను ప్రశంసిస్తూ సాహితీ చైతన్య కిరణాలు అధ్యక్షులు భోగెల ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులు పాలక దేవానంద్ లు ప్రశంసాపత్రాన్ని పంపారు.




4) తెలుగు వెలుగు సాహిత్య వేదిక, హైదరాబాద్ వారిచే తేదీ: 22-09-2024, అంశం: "గురజాడ వాణి", ప్రశంసాపత్రం పొందిన శ్రీ బలివాడ వేణుగోపాల్, హైదరాబాద్, శ్రీ ఉరిటి లక్ష్మణరావు, డా. పి. సింహాచలం, శ్రీ టి.పి.ఆర్ పట్నాయక్, సమిలాగూడ, శ్రీ పాట్నికుని రామకృష్ణారావు (రామతాత).



# వివాహ వేదిక



Vivaha Vedika
వివాహ వేదిక

Vivaha Vedika is a new initiative from Lekha. Being a sensitive subject, we are wary of the pitfalls in managing the function of match-making. We are, therefore, starting with just a handful of prospective brides and grooms. Please excuse us for any errors, omissions or misrepresentations. This will be an evolving initiative, and we will improve as the time goes by.

## Prospective Brides & Grooms



| | |
|---|---|
| పేరు | ఇందిరా ప్రియ దర్శిని |
| ఇంటిపేరు | వడ్రంగి |
| తండ్రి పేరు | వి.వి.రమణ మూర్తి |
| గోత్రం | ఆత్రేయస |
| పుట్టిన తేది | 4-Jul-1994 |
| నక్షత్రం | కృత్తిక |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి లిటిమెడ్జ్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | సాయి శిరీష |
| ఇంటిపేరు | సుందరిగారి |
| తండ్రి పేరు | ఎస్.కృష్ణారావు |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 23-Nov-2001 |
| నక్షత్రం | శతభిష |
| ఎత్తు | 5' 3" |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | BA |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | స్రవంతి పట్నాయక్ |
| ఇంటిపేరు | పట్నాయకుని |
| తండ్రి పేరు | మురళీ కృష్ణ పట్నాయక్ |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 26-Apr-1997 |
| నక్షత్రం | జ్యేష్ఠ |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి GSL మెడికల్ కాలేజీ, |
| పనిచేసే స్థలం | రాజమండ్రి, ఏపీ |
| విద్యార్హత | MPT |
| ప్రాధాన్యత | సాఫ్ట్‌వేర్, విదేశాలలో, పాన్-ఇండియా |



| | |
|---|---|
| పేరు | నిఖిల్ కుమార్ |
| ఇంటిపేరు | రఘుపాత్రుని |
| తండ్రి పేరు | ఆర్.దివాకర్ |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 30-Dec-1994 |
| నక్షత్రం | జ్యేష్ఠ |
| ఎత్తు | 6' |
| రంగు | |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి HSBC |
| పనిచేసే స్థలం | బెంగళూరు, |
| విద్యార్హత | MBA |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | దివ్య కృష్ణ |
| ఇంటిపేరు | చెరుకువాడ |
| తండ్రి పేరు | సి.బాలాజీ |
| గోత్రం | వశిష్ఠ |
| పుట్టిన తేది | 2-Aug-1996 |
| నక్షత్రం | పూర్వాభద్ర |
| ఎత్తు | 5' 4" |
| రంగు | |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | ఐటీలో పనిచేస్తూ, BTECH, |

| | |
|---|---|
| పేరు | సాయి రామ్ ప్రకాష్ |
| ఇంటిపేరు | కొర్లాం |
| తండ్రి పేరు | కె.లక్ష్మణరావు |
| గోత్రం | కౌశిక |
| పుట్టిన తేది | 30-Jan-1997 |
| నక్షత్రం | చిత్త |
| ఎత్తు | 5' 2" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి AMD |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | BTECH, ఉద్యోగం, డిగ్రీ పైన, తెలుగు రాష్ట్రాలు |

| | |
|---|---|
| పేరు | వెంకట సత్యనారాయణ |
| ఇంటిపేరు | జైన |
| తండ్రి పేరు | జె.గోపాల కృష్ణ |
| గోత్రం | వసిష్ఠ |
| పుట్టిన తేది | 7-Nov-1988 |
| నక్షత్రం | హస్త |
| ఎత్తు | 5' 4" |
| రంగు | |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి మెకానిక్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | ME / M.TECH |
| ప్రాధాన్యత | పాన్-ఇండియా, ఏదైనా డిగ్రీ |

| | |
|---|---|
| పేరు | వెంకటరమణ పట్నాయక్ |
| ఇంటిపేరు | బలరామ్ మహంతి |
| తండ్రి పేరు | దివంగత బి.చిరంజీవులు |
| గోత్రం | కౌశిక |
| పుట్టిన తేది | 20-Jan-1982 |
| నక్షత్రం | అనూరాధ |
| ఎత్తు | 5' 6" |
| రంగు | తెలుపు |
| వృత్తి | వ్యాపారం రైస్ డీలర్ |
| పనిచేసే స్థలం | ఒరిస్సా |
| విద్యార్హత | 10TH / SSC |
| ప్రాధాన్యత | విద్య ప్రాధాన్యత కాదు, కట్నం వద్దు |

### GET MORE PROFILES ONLINE

This page contains only a handful of profiles, just to give you an idea of our repository. For more, visit:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA
ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*For more profiles, visit https://skiv.online/VivahaVedika/ ... For Queries, Contact: Naresh Dasimantri - 96405 67625*

# శిష్టకరణ ఉద్యోగార్థులు

ఈ పేజీ శిష్టకరణం వెల్ఫేర్ అసోసియేషన్, హైదరాబాద్ వారి సౌజన్యంతో.

ఈ పేజీలో కొత్త ఉద్యోగ అవకాశాల కోసం చూస్తున్న శిష్టకరణం అభ్యర్థుల సంక్షిప్త ప్రొఫైల్స్ ఇవ్వడం జరిగింది.
శిష్టకరణ పారిశ్రామికవేత్తలు, ప్రభావవంతమైన స్థానాల్లో ఉన్నవారు, లేదా పరిశ్రమలో సహాయం చేయగల పరిచయస్తులు ఉన్నవారు సాధ్యమైనంత వరకు ఉపాధి అవకాశాలున్నచోట మన అభ్యర్థులను పరిగణనలోకి తీసుకోవాలని మేము అభ్యర్థిస్తున్నాము.

Harika Palavalasa — Id: 1
B. Tech., Electrical, 2023
Fresher with Python and office tools skills

Sriharsha Munagavalasa — Id: 3
B. Sc., Computer Sc, 2019
Networking, lan connection,internet troubleshooting,system troubleshooting,

Naveen Kumar Gadagamma — Id: 4
B. Com., Commerce, 2020
Fresher with commerce background

Jeeshitha V — Id: 5
B. Tech., CSE, 2023
C, Java,Python,JS,HTML,CSS, Database management , MySQL., AI, Web

Srilekha Behara — Id: 6
MBA , Finance
SAP Security & GRC; System Operator 8 months

Ramya Gara — Id: 7
B. Tech., CSE, 2022
Fresher with SQL, DataBase, Developer

